ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనకాపల్లి
జిల్లా వార్తలు
శుక్రవారం 11 జూలై 2025



వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ శాఖ నిర్వీర్యం

- హోం మంత్రి వంగలపూడి అనిత
- నక్కపల్లిలో సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ ప్రారంభం
- శక్తి టీమ్‌లకు పది ద్విచక్ర వాహనాల అందజేత



- వార్త 8వ పేజీలో..

పండుగలా పేరెంట్, టీచర్ మీట్

జిల్లా వ్యాప్తంగా 1,955 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 134 జూనియర్ కళాశాలల్లో నిర్వహణ

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశమై పాఠశాలల అభివృద్ధిపై చర్చ
- నృత్యాలతో అలరించిన విద్యార్థులు
- ఉత్సాహంగా ఆటల పోటీలు



అనకాపల్లి పట్టణ బాలికోన్నత పాఠశాలలో తల్లులకు పాద పూజ చేస్తున్న విద్యార్థినులు

అనకాపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): **జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్, టీచర్ మీట్(పీటీఎం) 2.0ను ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 1,955 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, 134 జూనియర్ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలల ప్రాంగణంలో సమావేశమై బడుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యలపై చర్చించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. పాఠశాలల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు.**



గొలుగొండ మండలం ఏఎల్ పురం జడ్పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ కేడెట్లతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గొలుగొండ మండలం ఏఎల్ పురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీట్ కార్యక్రమంలో స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రపై ప్రసంగించారు. నక్కపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనకాపల్లి మండలం మామిడిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కూండ్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, కొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాలలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర హాజరయ్యారు. రావికమతం జడ్పీ ఉన్నత పాఠశాల, వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, మాడుగుల మండలం కింతలి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. సబ్బవరంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ హాజరయ్యారు. అచ్యుతాపురం కేజీబీవీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు, సర్వశిక్ష ఏపీసీ జయప్రకాశ్ పరవాడ మండలం పెద ముషిడివాడ, లంకెలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరయ్యారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వినోద్‌బాబు పరవాడ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో బాలికలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న హోం మంత్రి అనిత

సింహాచలం జనసంద్రం

గిరి ప్రదక్షిణకు అంచనాలకు మించి రాక

- హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, కాకినాడల నుంచి వచ్చిన వేలాది మంది
- కిక్కిరిసిన రహదారులు
- తిరుగు ప్రయాణం ఏర్పాట్లలో అధికారుల వైఫల్యం
- వేపగుంట, గోపాలపట్నం, హనుమంతవాక జంక్షన్లలో నిలిచిపోయిన వందలాది వాహనాలు



సింహాచలం- గోపాలపట్నం మార్గంలో భక్తులు

సింహాచలం/విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): **సింహ'గిరి ప్రదక్షిణ'కు ఈ ఏడాది అంచనాలకు మించి భక్తులు విచ్చేశారు. భూ ప్రదక్షిణతో సమానమని, కొండ చుట్టూ 32 కి.మీ. కాలినడకన తిరిగితే పుణ్యఫలం లభిస్తుందని విస్తృతంగా ప్రచారం కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వచ్చారు. బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి వంటి నగరాల నుంచి మహిళలు పిల్లలను తోడుగా తెచ్చుకొని ప్రదక్షిణ చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన గిరి ప్రదక్షిణ గురువారం ఉదయం 10 గంటల వరకూ కొనసాగింది.**

ఈ ఏడాది భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో నిర్దేశించిన మార్గాలు కిక్కిరిసి పోయాయి. చాలామంది అడవివరం నుంచి కృష్ణాపురం, హనుమంతవాక, అప్పుఘర్, ఎం.వి.పి.కాలనీ మీదుగా వెంకోజీపాలెం చేరుకొని...అక్కడి నుంచి ... మిగతా 8వ పేజీలో

భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ



ఆలయ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయం చుట్టూ పలువురు భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేశారు. ఆషాఢమాస శుక్లపక్ష పౌర్ణమి నాడు స్వామివారి ఆలయం చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తే...గిరి ప్రదక్షిణ చేసినంత ఫలితం దక్కుతుందని భక్తుల నమ్మకం. తెల్లవారుజామున ప్రారంభమైన ఆలయ ప్రదక్షిణలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాయి. సిబ్బంది అంచనా ప్రకారం సుమారు ఐదు వేలకు పైగా భక్తులు ఆలయ ప్రదక్షిణల్లో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన రాజగోపురం వద్ద థర్మోకోల్ షీట్‌పై పలురకాల పుష్పాలతో తీర్చిదిద్దిన అయోధ్య బాలరాముడి నమూనా భక్తులను ఆకర్షించింది. బాలరాముడి నమూనా వద్ద పలువురు భక్తులు సెల్ఫీలు తీసుకున్నారు. అలాగే భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాథరావు ఆదేశాల మేరకు అంతరాలయ దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ప్రతి ఒక్కరూ అప్పన్నను ప్రధాన ద్వారం నీలాద్రిగుమ్మం వద్ద నుంచే దర్శించుకున్నారు.

వైసీపీలో కలకలం

చైర్‌పర్సన్, జడ్పీటీసీ సభ్యుల మధ్య విభేదాలపై అధిష్ఠానం ఆరా

- సభ్యులకు నేతల ఫోన్లు
- నేడు బొత్స సమక్షంలో పంచాయితీ
- అందరూ హాజరుకావలసిందిగా ఆదేశాలు

విశాఖపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ వ్యవహారం వైసీపీలో కలకలం రేపింది. చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రపై అసంతృప్తితో ఉన్న 22 మంది సభ్యులు బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జడ్పీ చైర్‌పర్సన్, సభ్యుల మధ్య రాజీ కుదర్చాలన్న అధిష్ఠానం ఆదేశాలతో సీనియర్ నేత బొత్స సత్యనారాయణ రంగంలోకి దిగారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు బీచ్‌రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి కురసాల కన్నబాబు, ఉమ్మడి జిల్లాలోని ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు హాజరవుతున్నారు. ఈ సమావేశానికి విధిగా రావాలని జడ్పీటీసీ సభ్యులందరికీ గురువారం సమాచారం అందించారు.

ఇదిలావుండగా బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశానికి మెజారిటీ సభ్యులు రాకపోవడం, రెండు రోజుల క్రితం అనకాపల్లిలో రహస్య సమావేశం నిర్వహించడంపై 'జడ్పీ చైర్‌పర్సన్‌కు షాక్' శీర్షికతో గురువారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. కొందరు 'ఆంధ్రజ్యోతి'లో కథనం క్లిప్పింగ్‌ను అధిష్ఠానానికి పంపించారు. దీంతో విశాఖలో ఏమి జరుగుతందని జడ్పీటీసీ సభ్యులకు నేతలు ఫోన్ చేసి ఆరా తీశారు. జడ్పీ చైర్‌పర్సన్ ... మిగతా 8వ పేజీలో

పెద్దేరుకు మహర్దశ

రూ.69.38 కోట్లతో మిగులు పనులు పూర్తికి ఆమోదం

- మూడు మండలాల్లో 63 గ్రామాలకు సాగునీరు
- సస్యశ్యామలం కానున్న 19,969 ఎకరాల ఆయకట్టు



మాడుగుల మండలం రావిపాలెంలో పెద్దేరు జలాశయం

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి) **జిల్లాలో తెన్నేటి విశ్వనాథం (పెద్దేరు) జలాశయం ఆధునికీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ జలాశయం నిర్లక్ష్యానికి గురైంది. కాగా దీనికి జీవం పోయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పెద్దేరుకు రూ.69.39 కోట్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.**



మరమ్మతులకు నోచుకోని రావిపాలెంలోని పెద్దేరు పంట కాలువ

గత వైసీపీ ప్రభుత్వం పెద్దేరు జలాశయం ఆధునికీకరణకు 2023 మార్చి నెలలో రూ.84.40 కోట్లు ప్రకటించింది. అప్పట్లో ఈ పనులను విజయవాడకు చెందిన శ్రీసాయిలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టు సంస్థకు రూ.69.38 కోట్లకు టెండర్‌పై అప్పగించింది. అయితే నిధులు మాత్రం ఇవ్వలేదు. పనులు నత్తనడకన సాగాయి. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు వరకు కాంట్రాక్టర్ కేవలం రూ.1.7 కోట్ల విలువైన 2.45 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారు. ఆ తరువాత బిల్లులు అందక పోవడంతో పనులు నిలిపివేశారు. నాటి నుంచి పెద్దేరు ఆధునికీకరణ పనులు పడకేశాయి. వాస్తవానికి పెద్దేరు జలాశయం ఆధునికీకరణ పనులు జరిగితే మాడుగుల, చోడవరం నియోజకవర్గాల పరిధిలోని మాడుగుల, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లోని 63 గ్రామాల్లో 19,969 ఎకరాల మెట్ట భూములు సస్యశ్యామలం అవుతాయి. జలాశయానికి అనుబంధంగా ఉన్న పంట కాలువల రైలింగ్ పనులు పూర్తయితే, ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి ఇక్కట్లు తీరడమే కాకుండా జలాశయం శివారు ఆయకట్టు వరకు సాగునీరు అంది, రెండు పంటలు పండుతాయి.

ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

రైతులకు సాగునీరు అందించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పెద్దేరు జలాశయం పనులు పూర్తి చేయాలని అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. అరకొరగా నిలిచిన పనులను పూర్తి చేయాలని సీఎం చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. కాగా త్వరలో గత కాంట్రాక్టు సంస్థ ద్వారానే మిగులు పనులను పునఃప్రారంభించి వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం పెద్దేరు పనులకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేయనుందని జల వనరుల శాఖ ఈఈ త్రినాథం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జలాశయం పరిధిలోని ఆయకట్టు స్థిరీకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పోలీసులు సీజ్ చేసిన వ్యాన్

15 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీలోని తెరువుపల్లి సమీపంలో గురువారం వ్యాన్‌లో తరలిస్తున్న 15 టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి రూరల్ ఎస్‌ఐ ఉపేంద్ర తెలిపిన వివరాలు ఇలావున్నాయి. తెరువుపల్లి నుంచి 15 టన్నుల రేషన్ బియ్యంతో వ్యాన్ బయలుదేరింది. పోలీసులకు సమాచారం అందడంతో పట్టుకున్నారు. వ్యాన్‌లోని నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన బాలం కొండబాబు, ఒడిశాలోని కోరాపుట్ జిల్లా జయంతగిరి గ్రామానికి చెందిన డ్రైవర్ సదారక్ హరిజన్‌ను అదుపు లోకి తీసుకున్నారు. వీరు ఈ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలిస్తు న్నట్టు తెలిసిందని, పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉందని ఎస్‌ఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

జిల్లాలోని పలు ఆలయాల్లో గురువారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలను పూలతో అలంకరించారు. వేకువజాము నుంచే భక్తులు షిర్డీ సాయిబాబా ఆలయాలకు వెళ్లి బాబా విగ్రహాలకు పాలాభిషేకాలు, పూజలు చేశారు.

- అనకాపల్లి టౌన్/ ఆంధ్రజ్యోతి

అనకాపల్లి గాంధీనగరంలో విశేష అలంకరణలో షిర్డీ సాయిబాబా

ప్రయోగాత్మకంగా బేంబూసా తుల్డా వెదురు అభివృద్ధి

ఏజెన్సీలో లభించే వెదురు కంటే ఏపుగా పెరుగుదల

- బుట్టలు, చాపలు, ఫర్నిచర్ తయారీకి వినియోగం
- ఈ ప్రాంతంలో విత్తనాలు వేసి చూడాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం
- రెండు నెలల క్రితం త్రిపుర నుంచి విత్తనాలు తెప్పించిన అటవీశాఖ సోషల్ ఫారెస్ట్ అధికారులు



నర్సీపట్నం సోషల్ ఫారెస్ట్ నర్సరీలో బేంబూసా తుల్డా మొక్కలు

నర్సీపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అత్యంత విలువైన బహుళార్థ సాధక వెదురు జాతులలో ఒకటైన బేంబుసా తుల్డాని జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ వెదురుతో చేసిన ఫర్నిచర్ అందంగా ఉండడంతో పాటు మన్నిక ఎక్కువ ఉంటుంది. ఈ వెదురు త్రిపుర, బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో పెరుగుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో సోషల్ ఫారెస్ట్ అధికారులు నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, చింతపల్లి, పాడేరు రేంజ్‌ల్లోని నర్సరీల్లో బేంబూసా తుల్డా మొక్కలను పెంచుతున్నారు. రెండు నెలల క్రితం త్రిపుర నుంచి 60 కిలోల విత్తనాలు రప్పించారు. 30 కిలోలు నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మిగిలిన 30 కిలోలు చింతపల్లి, పాడేరుకి సరఫరా చేశారు. ఏజెన్సీలో సాధన, ముళ్లం రకం వెదురు లభిస్తుంది. బేంబూసా తుల్డా 5 నుంచి 10 సెంటీమీటర్లు మందం, 15 నుంచి 20 మీటర్లు పొడవు పెరుగుతాయి. ఇవి చాలా వేగంగా పెరుగుతాయి. వచ్చే సంవత్సరం ప్లాంటేషన్ చేయడానికి సోషల్ ఫారెస్ట్ అధికారులు ప్లాన్ చేస్తున్నారు. నర్సీపట్నం కలప డిపోలో నెల రోజుల క్రితం విత్తనాలు నాటారు. ఇప్పుడు వెదురు మొక్క దశలో ఉంది. విత్తనాలు మొలకెత్తాయి కాబట్టి... ఇక్కడ వాతావరణంలో కూడా వెదురు పెరగడానికి అనుకూలంగా ఉండవచ్చు నని అధికారులు భావిస్తున్నారు. ప్రయోగం విజయవంతం అయితే ఫారెస్టుతో పాటు రైతులతో కూడా నాటించాలని ప్లాన్ చేస్తున్నారు.



బేంబుసా తుల్డాతో తయారైన బుట్టలు ఇలా..

ఫర్నిచర్ తయారీలో వినియోగం

బేంబూసా తుల్డా వివిధ రకాల ఉత్పత్తుల తయారీకి ఉపయోగిస్తారు. హస్త కళలు, బుట్టలు, చాపలు, అగరబత్తీ కర్రలు, ఫర్నిచర్ తయారు చేయడానికి వాడతారు. ఈ వెదురుతో చేసిన ఫర్నిచర్ చాలా గట్టిగా ఉండి, మన్నిక ఎక్కువ ఉంటుందని జిల్లా అటవీ అధికారి శామ్యూల్ తెలిపారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత

విద్యను మించిన ఆస్తి లేదు : మంత్రి అనిత

నక్కపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యకు మించిన ఆస్తి లేదని, అమ్మకు మించిన దైవం లేదని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ కమిటీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో వినూత్న పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెడుతున్న ఘనత ఎన్‌డీఏ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. టీచర్ నుంచి వచ్చిన తాను విద్యావ్యవస్థలో ప్రభుత్వం చేసిన ప్రక్షాళనను చూసి ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. ఇకపై సోషల్ మీడియాల్లో తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇకపై గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులకు సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని చెప్పారు. అనంతరం విద్యార్థినులతో కలిసి ఆమె సహపంక్తి భోజనాలు చేశారు. సమావేశంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీవిద్య, శివయ్య, సివిల్‌సప్లయి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివదత్, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, టీడీపీ మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, టీడీపీ నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, గోసల చినతాతారావు తదితరులు పాల్గొన్నారు.

పండుగలా మెగా పేరెంట్, టీచర్ మీట్


ఎలమంచిలిలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న సుందరపు, ప్రగడ

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ మీట్ ఎలమంచిలిలో గురువారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ చారిత్రాత్మక నిర్ణయాలతో విద్యావ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి లోకేశ్ చేపడుతున్న విద్యాపరమైన పథకాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టరు దూళి రంగనాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మంత్రులు ప్రజారంజక పాలన సాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రగడ, సుందరపు భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నేతలను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది. ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను నేతలు పరిశీలించి, ప్రిన్సిపాల్ విజయకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సరోజని, కూటమి నేతలు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, లవుడు లోవరాజు, కొరారు శ్రీను మాస్టారు, ఊటకూటి రమేష్, గుర్రాల శేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేట ఉన్నత పాఠశాల, తదితర అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పులపర్తిలో నేతలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, హరీశ్, పీఎస్‌ఆర్‌పేటలో గొన్నాబత్తుల నాగేశ్వరరావు, గెంజి శ్రీను తదితర నేతలు సమక్షంలో పీటీఎంలు ఘనంగా నిర్వహించారు.

పాయకరావుపేట/రూరల్‌లో..

పాయకరావుపేట మండలం, పట్టణంలోని అన్ని పాఠశాలల్లో గురువారం నిర్వహించిన పేరెంట్, టీచర్ మీట్ సందడిగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు, నాయకులు భోజనాలు చేశారు. పట్టణంలోని మంగవరంరోడ్డులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిరుకూరి కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు, ఎంఈఓ కేఎన్.గాంధీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, వైసీపీ నాయకుడు జగతా శ్రీనివాస్, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, దానరి శ్రీనివాసరావు, సీహెచ్.పేర్రాజు, హెచ్‌ఎం భవానీ పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో పేరెంట్, టీచర్స్ ఆత్మీయ సమావేశం వేడుకగా జరిగింది. విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు పూజ చేశారు. మండలంలోని సత్యవరం జడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సకిలేటి రాము, ఎస్‌ఎంసీ చైర్మన్ కంకిపాటి వెంకట సంజీవి, హెచ్‌ఎం ఎం.మహేశ్వరరావు, ఉపాధ్యాయులు డి.ఐజాక్, వి.రంగనాయకులు, సీహెచ్.వెంకటరావు, ఆర్.చంద్రశేఖర్, ఆర్.అప్పలరాజు పాల్గొన్నారు.

నక్కపల్లిలో..

మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్, టీచర్ 2.0 ఆత్మీయ సమావేశాలు పండగలా జరిగాయి. పెదబోదిగల్లం హైస్కూల్‌లో హెచ్‌ఎం జయశ్రీ, తెలుగు పండిట్ ఎస్‌వీఎస్ ఆచార్యులు నేతృత్వంలో తల్లిదండ్రులకు విద్యార్థులు పాదాభివందనం చేశారు. చినదొడ్డిగల్లు హైస్కూల్‌లో హెచ్‌ఎం బాలాజీ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీపాద సత్యదేవ శర్మ, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ అధ్యక్షుడు వెంకట రమణ ప్రసంగించారు. దేవవరం, గొడిచెర్ల హైస్కూళ్లల్లో హెచ్‌ఎంలు వేమగిరి నూకరాజు, సత్యకుమార్ ఆధ్వర్యంలో పండుగలా కార్యక్రమం జరిగింది. వేంపాడు హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పలరాజు, మణిరాజు, మధు, పల్లా రాంబాబు పాల్గొన్నారు. ఉద్దండపురం హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్, ఎంపీటీసీ సభ్యుడు బచ్చల రాజు, పేకేటి రాజారావు, బొల్లం బాబ్జీ పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను పండుగలా నిర్వహించారు. లింగరాజుపాలెం జడ్పీ హైస్కూల్‌లో జిల్లా ఉప విద్యాశాఖాధికారి పెన్నాడ అప్పారావు తల్లిదండ్రులకు పలు సూచనలు చేసారు. ఎస్. రాయవరం జడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు పాల్గొన్నారు. గుడివాడ పాఠశాలలో తల్లుల పాదాలకు విద్యార్థులు పూజ చేసి ఆశీర్వాదం పొందారు. అనంతరం స్థానిక నాయకులు శ్రీపతిరాజు, వెంకటరాజు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు గీతా, ధూళి శ్రీనుబాబు, వైస్ సర్పంచ్ రామకృష్ణరాజు, ముప్పిన శ్రీనివాసరావు, అచ్యుతరామరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్లలో..

మండలంలో మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ గురువారం ఘనంగా నిర్వహించారు. కోటవురట్ల జూనియర్ కళాశాల, హైస్కూల్, జల్లూరు జడ్పీ హైస్కూల్‌ల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించారు. పేరెంట్ మీటింగ్ గుర్తుగా పాఠశాలల ప్రాంగణంలో మొక్కలు నాటారు. తల్లులకు పిల్లలు పాదాభివందనం చేసి వారి దీవెనలు పొందారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, టీడీపీ నేతలు పెట్ల లింగంనాయుడు, జానకి శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ శోభరాణి, తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో రామారావు, హెచ్‌ఎంలు సుకుమార్, శ్రీనివాస్‌మూర్తి సర్పంచ్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు పీ సూర్యారావు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురం ఉన్నత పాఠశాల, కేజీబీవీల్లో గురువారం జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీట్‌లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను వారు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ సీకేడీ దేవరాయలు, భైలపూడి శ్రీరామదాసు, పుర్రే శ్రీనివాస యాదవ్, మేరుగు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో..

మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించిన పీటీఎం-2.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయకుమార్ హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం ఆవరణలో మొక్కలను నాటారు. ప్రిన్సిపాల్ పీపీఎస్.శ్రీలక్ష్మి, ప్రత్యేకాధికారి రహీం, కమిటీ చైర్మన్ భీశెట్టి జోగినాయుడు, ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఎంఈవో శివనాయుడు కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, సుందరపు ధనలక్ష్మి, మొల్లేటి సత్యనారాయణ, దాడి ముసిలినాయుడు, జేకే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

మండలంలోని అన్ని పాఠశాల్లో గురువారం పేరెంట్, టీచర్ మీట్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించారు. దిమిలి హైస్కూల్లో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, లాలంకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్లో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు లాలం భరత్‌లు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జయమాధవి, ఈవోపీఆర్‌డీ రాజు, ఎంఈవోలు ఎం.సూర్యారావు, వి.సూర్యనారాయణ, టీడీపీ, జనసేన నేతలు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, రాంబిల్లి మండల వైస్ ఎంపీపీలు కె.లక్ష్మి, కె.నర్సింగరావు, దిమిలి హైస్కూల్ హెచ్‌ఎం శాస్త్రి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాయకరావుపేటలో పీటీఎంకి హాజరైన తోట నగేశ్, తదితరులు


నక్కపల్లి: పెదబోదిగల్లంలో తల్లిదండ్రులకు ప్రణమిల్లుతున్న విద్యార్థినులు


కోటవురట్ల కేజీబీవీలో మొక్కలు నాటుతున్న టీడీపీ నేత కాశీనాయుడు, జెడ్‌పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, తదితరులు

దేవవరం టీచర్లకు హోం మంత్రి అభినందనలు


దేవవరం టీచర్లకు మొక్కలిచ్చి అభినందిస్తున్న హోం మంత్రి అనిత

నక్కపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవవరం మోడల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులను గురువారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. ఇటీవల ప్రైవేట్ స్కూళ్లల్లో చదువుకుంటున్న 32 మంది విద్యార్థులను ఒకే రోజు దేవవరం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో చేర్పించిన విషయం తెలిసిందే. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాన్ని ఇటీవల విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ సైతం ట్విట్టర్‌లో పోస్ట్ చేసి, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ మేరకు హోం మంత్రి అనిత పాఠశాల హెచ్‌ఎం విజయ, టీవీ రమణలను అభినందించి, మొక్కలు పంపిణీ చేశారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, ఎంఈవో నరేశ్, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్, గింజాల లక్ష్మణరావు, మీగడ సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై వినియోగదారులు మండిపాటు

కోటవురట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గంటకు ఎన్నిసార్లు విద్యుత్ కోతలు అంటూ వినియోగదారులు ఉన్నతాధికారులను నిలదీశారు. గురువారం రాత్రి కోటవురట్ల సబ్ స్టేషన్ వద్ద వినియోగదారులతో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ప్రసాద్, డీఈఈ అప్పారావు, ఏడీఈ సునీల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరా తరచూ పోవడంతో తమ జీవనోపాధి దెబ్బతింటుందని లక్క బొమ్మలు, కార్పెంటర్స్ కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు. తుమ్మలపల్లి ఆంజినేయుడు మాట్లాడుతూ విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా గడుపుతున్నామన్నారు. విద్యుత్ స్తంభాలకు, తీగలకు పట్టిన జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. వ్యవసాయానికి రోజు 9గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జెడ్‌పీటీసీ సభ్యురాలు ఉమాదేవి ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఎస్ఈ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలన్నీ నమోదు చేసుకున్నామని, దశలవారీగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు.

నేడు పట్టణంలో బీసీ సంఘం జిల్లా సమావేశం

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా బీసీ సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆడారి భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీవర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి

పాయకరావుపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమిని పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం బృందావనం దుర్గాలమ్మ చెట్టు ఆలయ ఆవరణలో ఉన్న షిర్డీసాయి మందిరంలో సాయినాథుడిని విశేషాలంకరణ చేశారు. ఈ సందర్భంగా భారీగా భక్తులు సాయినాథుని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన సహస్ర దీపారాధనలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పాండురంగస్వామి ఆలయం, సాయిఆదర్శనగర్, లింగాలతోట కాలనీలోని ఉమాకోటిలింగేశ్వర స్వామి ఆలయాల్లో గురుపౌర్ణమిని వేడుకగా జరుపుకున్నారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురం, సెజ్ పునరావాస కాలనీల్లోని సాయిబాబా ఆలయాలు గురుపౌర్ణమి సందర్భంగా గురువారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి ఆలయాల్లో పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు సాయిబాబాకు పాలాభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.


అచ్యుతాపురం, సెజ్ పునరావాస కాలనీల్లోని సాయిబాబా ఆలయాల్లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ధూళి రంగనాయకులు, భైలపూడి శ్రీరామదాసు, నీరుకొండ నర్సింగరావు, కూనిశెట్టి రమణ, తుమ్మల రాజు, సుధాకర్, మడగల శివ, ద్వారపురెడ్డి బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం రూరల్‌లో..

మండలంలోని మల్లవరంలో షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సర్పంచ్ పిన్నమరాజు వాసు దంపతులు పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు సాయి నాథుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కొరుప్రోలు చిన్నారావు, కరెడ్ల ప్రకాష్, డీఎస్ఎన్ రాజు(బుజ్జి), ద్వారపురెడ్డి బాబ్జీ, నేవీ శ్రీను, చిన్ని శ్రీనివాసరావు, కండెపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో గురుపౌర్ణమి పురస్కరించుకుని పేద విద్యార్థులకు కె.సత్యనారాయణ కుటుంబస్తులు స్కూల్ యూనిఫారాలు అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబీకులు పి.కళ్యాణి, కె.లక్ష్మీకాంతం, వి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో..

మండలంలోని తోటాడ ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమంలో గురువారం జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ హాజరయ్యారు. అలాగే గవర్ల అనకాపల్లిలో షిర్డీ సాయినాథుడుని దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కొయిలాడ వెంకట్, కూటమి నాయకులు దొడ్డి శ్రీను, పొలమరశెట్టి మురళీకృష్ణ, రాజయోగాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు. మండలంలో మునగపాక, పలు గ్రామాల్లో షిర్డీ సాయి మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి.


మునగపాక: గవర్లఅనకాపల్లిలో షిర్డీసాయిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయకుమార్


అచ్యుతాపురంలో సాయిబాబాను దర్శించుకుంటున్న ప్రగడ నాగేశ్వరరావు

రాంబిల్లిలో..

మండలంలోని పలు గ్రామాల్లో సాయిబాబా ఆలయాలు గురుపౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. అప్పన్నపాలెం, పంచదార్ల, కొత్తూరు, దిమిలి, పెదకలవల్లాపల్లి గ్రామాల్లో సాయినాథుడిని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎలమంచిలిలో..

పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, పశువైద్యశాల, ఉలకోపేట, ఎర్రవరం, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లోని సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమరాధనలు ఏర్పాటు చేశారు.

350 ఆలయాల్లో బాల వికాస్ కేంద్రాలు ప్రారంభం

▸▸ ఎస్ఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర ప్రచారక్ గంగాధర్

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): బాలల్లో చిన్నతనం నుంచే హైందవ సంస్కృతి, సంప్రదాయాలు అలవర్చుకోవాలని లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 350 దేవాలయాల్లో బాల వికాస్ కేంద్రాలను గురువారం ప్రారంభించినట్టు ఎస్ఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ అన్నారు. గురువారం ఎలమంచిలిలోని అయోధ్యపురి కాలనీలో బాల వికాస్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీటీడీ ఆర్థిక సాయంతో సమరసతా సేవా ఫౌండేషన్ నిర్మించిన ఆలయాల్లో బాల వికాస్ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రాల్లో ప్రతి రోజూ 2 గంటలు పాటు సాయంత్రం సమయంలో హోమ్ వర్కులు పూర్తి చేయించి నీతి పద్యాలు, అభినయ గేయాలు, శనివారం భజన కీర్తనలు నేర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త కర్రి ధనరెడ్డి ఆర్థిక సాయంతో చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధి శివకోటి సతీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు గారా సత్తిబాబు, లక్ష్మి, సంతోష్, అర్చకులు కనకరాజు, జిల్లా ధర్మప్రచారక్ మైలపల్లి శ్రీను, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న గంగాధర్, ప్రతినిధులు

బాధిత కుటుంబానికి హోం మంత్రి చేయూత


బాధితుడికి జెర్సీ ఆవులను అందజేసిన హోం మంత్రి అనిత

నక్కపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి):ఎస్.రాయవరం మండలం దార్లపూడికి చెందిన బాబ్జీ కుటుంబానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఈ గ్రామానికి చెందిన బాబ్జీ 2012లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దివ్యాంగుడయ్యాడు. బాబ్జీ ఇటీవల హోం మంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నారు. ఈ మేరకు గురువారం నక్కపల్లి క్యాంపు కార్యాలయం వద్ద బాబ్జీ,లక్ష్మి దంపతులకు 2 జెర్సీ ఆవులను కుటుంబపోషణ కోసం మంత్రి అనిత అందజేశారు. బాబ్జీ కుమారుడు చదువుకయ్యే ఖర్చులను కూడా తానే భరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక గురువులకు సత్కారం


శిష్టలా సన్యాసిరావును సన్మానిస్తున్న రమాకుమారి, బీజేపీ నేతలు

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా గురువారం పట్టణంలో ఆధ్యాత్మిక గురువులు శిష్టలా సన్యాసిరావు, సోమయాజులను మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సుందరపు బాబ్జీ, బీజేపీ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు వర్మ, పిట్టా దాసుబాబు, అత్తిలి నూకరాజు, దొడ్డి వెంకటేష్, నైదాన రమేష్ పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లతో రైతులకు బిల్లుల భారం'

మునగపాక, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడంతో రైతులకు బిల్లులు భారం పెరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో గురువారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని చోట్ల బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలన్నారు. కార్యక్రమంలో నక్కరాజు, సత్యారావు, వి.నూకరాజు, దివాకర్ పాల్గొన్నారు.

నేడు మునగపాకలో టీడీఆర్ బాండ్లు వద్దంటూ సీపీఎం దీక్ష

మునగపాక, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులకు టీడీఆర్‌లు వద్దంటూ శుక్రవారం మునగపాకలో 24 గంటల దీక్ష చేపట్టనున్నట్టు సీపీఎం నాయకుడు ఎస్.బ్రహ్మాజీ తెలిపారు. స్థానిక కో-ఆపరేటివ్ సొసైటీకి సమీపంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు దీక్ష చేస్తామన్నారు.

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

రాంబిల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడివాడలో పంట పొలాలకు వెళ్లే గ్రావెల్ రోడ్డు పనులను గురువారం జనసేన పార్టీ మండల నాయకుడు బద్ది మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గ్రావెల్ రోడ్డుకు సహకారం అందించారన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు సేనాపతి సన్యాసిరావు, కాల్వ చైర్మన్ ఆకుల మంగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలి

▸▸ తహశీల్దార్‌కి తిమ్మరాజుపేట రోడ్డు నిర్వాసితుల వినతి

అచ్యుతాపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని తిమ్మరాజుపేటకు చెందిన అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులు గురువారం తహశీల్దార్ శ్యామ్ కుమార్‌కి వినతి పత్రాన్నిచ్చారు. తిమ్మరాజుపేట పరిధిలో 87 మంది ఇళ్లు, షాపులు, ఇంటి స్థలాలు కోల్పోతున్నామని, మూడేళ్ల క్రితం క్రితం గజానికి రూ.9,750 ఇస్తామని అప్పటి ఆర్డీఓ గ్రామసభ నిర్వహించి, తమతో సంతకాలు చేయించుకున్నారన్నారు. ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయని, ఇప్పటి మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం చెల్లించాలన్నారు. పరిహారం నగదు రూపంలో పరిహారం చెల్లించాలని కోరారు.

ఎంపీడీఓగా చిన్నారావు బాధ్యతల స్వీకారం

అచ్యుతాపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం ఎంపీడీఓగా బి. చిన్నారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయన్ని సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీఓ యుఎస్‌వీ శ్రీనివాసరావు, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్తెమ్మతల్లి జాతర


అమ్మవారిని దర్శించుకుంటున్న గెడ్డం బుజ్జి, తదితరులు

నక్కపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో గురువారం సత్తెమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు నడింపల్లి సూర్యనారాయణరాజు (రాజబాబు) ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మహిళలు అమ్మవారికి పసుపు,కుంకుమలు సమర్పించారు. గ్రామంలో తీర్థం సాగింది. అమ్మవారిని దర్శించుకున్న వారిలో పలు పార్టీలకు చెందిన నాయకులు గెడ్డం బుజ్జి, వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేశ్, బుజ్జి, చినదొడ్డిగల్లు పెద్దలు, అనేక మంది నాయకులు దర్శించుకున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

నక్కపల్లి,జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమీపాన హైవేపై గురువారం పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. విశాఖ నుంచి కాకినాడ వెళ్తున్న కారు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చేసరికి అదుపు తప్పి లారీని ఢీ కొట్టి, డివైడర్ పైకి దూసుకుపోయింది. డివైడర్‌పై వున్న ఐరన్ గ్రిల్స్ ధ్వంసమయ్యాయి. కారులో వున్న ఇద్దరు వ్యక్తులకు ఎటువంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐ కె.కుమారస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

నేడు ఎలమంచిలిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎలమంచిలి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏపీఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని మిలట్రీ కాలనీ, కొత్తపేట, యానాద్రి కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్డు, మెయిన్ రోడ్డు, ద్వారకానగర్, నెహ్రూనగర్, గాంధీనగర్, తులసీనగర్, ఎన్టీఆర్ కాలనీ, అగ్నిమాపక కాలనీ, ధర్మవరం, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, సోమలింగపాలెం, లైనుకొత్తూరు, సోమన్నపాలెం, కట్టుపాలెం, రామారాయుడు పాలెం, కొత్తపాలెం ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామన్నారు.


శాకాంబరీ అలంకరణలో అనకాపల్లిలోని కన్యకాపరమేశ్వరీ అమ్మవారు


పూజలందుకున్న దేవీపురంలోని రాజరాజేశ్వరీ సహస్రాక్షి అమ్మవారు

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుక

▸▸ అమ్మవార్లు, షిర్డీసాయిబాబా ఆలయాలకు పోటెత్తిన భక్తులు


వేల్పుల వీధిలో షిర్డీసాయికి అభిషేకం


చినరామస్వామి కోవెలలో..

అనకాపల్లి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమిని ప్రజలంతా గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి మెయిన్ రోడ్డులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీగా అలంకరణ చేశారు. ఆలయ మండపంలో రామ జన్మభూమి అయోధ్యలో బాలరాముడు ఉత్సవ విగ్రహంతో పాదుకులు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. గవరపాలెం పార్కు సెంటర్, వేల్పులవీధి షిర్డీసాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే, గవరపాలెం దిబ్బవీధిలోని వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు గుడి చుట్టూ పూలతో ప్రదక్షిణలు చేశారు. అలాగే, గాంధీనగరం వెంకటేశ్వరస్వామి ఆలయం, గాంధీనగరంలోని ప్రేమసమాజం వద్ద గల లక్ష్మీగణపతి సుబ్రహ్మణ్యేశ్వర షిర్డీసాయి ఆలయంలో అన్నపూర్ణ బ్యాంకు వీధిలోని షిర్డీసాయి ఆలయంలో పాటు పట్టణంలోని వివిధ ఆలయాల్లో విశేష పూజలు జరిపారు.

కొత్తూరు : మేజర్ పంచాయతీ కొత్తూరు ఎన్‌జీవోస్ కాలనీలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి షిర్డీసాయిబాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. టీడీపీ నాయకుడు దాడి రత్నాకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

సబ్బవరం : గురుపౌర్ణమిని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సబ్బవరం, ఆరిపాక, గొటివాడ, దేవీపురం తదితర గ్రామాల్లోని షిర్డీ సాయిబాబా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. షిరదేవీపురం రాజరాజేశ్వరీ సహస్రాక్షి అమ్మవారి ఆలయంలో గోపూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం గురు మంత్ర హోమం, సాయంత్రం గురు పాదుకల పల్లకీ ఊరేగింపు వంటివి జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరిచారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు


హోమాన్ని జరుపుతున్న అర్చకులు

అనకాపల్లి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, గిరిబాబుల ఆధ్వర్యంలో ఆలయ మండపంలో స్వామివారికి హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ పాలకవర్గ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.


కొండకొప్పాక పాఠశాలలో విద్యార్థులతో కలిసి పీలా గోవింద భోజనం


కూండ్రం హైస్కూల్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు


కశింకోట బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న దాడి రత్నాకర్

భవితకు భరోసా.. సర్కారు బడి

▸▸ మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాల్లో వక్తలు వెల్లడి ▸▸ ప్రతి చోటా పండగ వాతావరణం ▸▸ తల్లులకు విద్యార్థుల పాదపూజ


అనకాపల్లి మండలం మామిడిపాలెం పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొణతాల


సబ్బవరం హైస్కూల్ వేడుకలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

తుమ్మపాల జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలు పాఠశాలల్లో గురువారం పండగ వాతావరణం నడుమ సాగాయి. అనకాపల్లి మండలం మామిడి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులంతా సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీసీట్లు సాధించిన విద్యార్థినులను సత్కరించారు. రూరల్ సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ రవికుమార్, సర్పంచ్ పూడి పరదేశినాయుడు, జనసేన నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, వి.అప్పలనాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ మాకవరపు పరమేశ్వరి, ఎంపీటీసీ బంధం అప్పలనాయుడు, టీడీపీ నాయకులు చెక్కల శ్రీనివాసరావు, హెచ్‌ఎం హెచ్‌బీ శ్రీధర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అకాపల్లి పట్టణంలో...

అనకాపల్లి టౌన్ : అకాపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ హాజరయ్యారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పట్టణ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ తల్లులకు పాద పూజ చేశారు. ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ, పట్టణ ఎస్ఐ డి. ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని రుధిర రాణి, మాజీ హెచ్‌ఎం పీజే నాయుడు, టీడీపీ నాయకుడు బొద్దపు ప్రసాద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే గవరపాలెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ హాజర య్యారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నట్టు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మంత్రి నారా లోకేశ్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జీవీఎంసీ 84వ వార్డులో...

అనకాపల్లి రూరల్ : జీవీఎంసీ 84వ వార్డు పరిధి కొండకొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, టీడీపీ నాయకులు మాదంశెట్టి నీలబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొత్తూరు : అనకాపల్లి మండలం పినిసికాడ పంచాయతీ బీఆర్‌టీ కాలనీ, సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేట, కూండ్రం, సీతానగరం, తగరంపూడి, సంపతిపురం తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కూటమి నాయకులు మళ్ళ శ్రీను, రేఖా రమణమూర్తి, నంబారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కూండ్రం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సమావేశానికి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం హైస్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు నగిరెడ్డి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కశింకోట మండలంలో...

కశింకోట : విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట వేస్తున్నట్టు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. ఇక్కడి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, డీపీఎన్ స్కూల్‌లలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో-2 మూర్తి, ఎస్ఐ కె.లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, కూటమి నాయకులు వేగి పవన్, వేగి వెంకట్రావు, మళ్ళ లోవకృష్ణ, వేగి పాపారావు, పెంటకోట రాము, వేగి దొరబాబు, ఆళ్ల శ్రీను, కొయిలాడ నాగు, దాడి కృష్ణ, కాండ్రేగుల నాగేశ్వరరావు, పెంటకోట నాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ మండలంలో...

పరవాడ : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలురు, బాలికల హైస్కూల్‌లలో ఏర్పాటైన సమావేశానికి ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన జరుగుతుందన్నారు. అలాగే కళాశాల ప్రాంగణంలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ పైలా శ్రీనివాసరావు, స్థానిక నాయకులు చుక్క రామునాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, పైలా రామచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వినోద్‌బాబు, హెచ్‌ఎం అప్పలనాయుడు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన సమావేశానికి స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

సబ్బవరం మండలంలో...

సబ్బవరం : విద్యా వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ఈ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా తల్లులకు విద్యార్థులు పాదపూజ చేశారు. అలాగే, మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ సమావేశాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌డీసీ ఎస్.డి.అనిత, ఎస్‌వో రమామణి, ఎంఈవోలు లక్ష్మణరావు, రవీంద్రబాబు, హెచ్‌ఎం తిరుపతిరావు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ప్రిన్సిపాల్ శిరీషారాణి, ఎంపీటీసీ బైలపూడి దేముడుబాబు, ఎస్ఎంసీ చైర్మన్, కూటమి నేతలు ఇందలి రమణ, సాలాపు వెంకటేశ్వరరావు, దొడ్డి ప్రకాశరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే, ములునాయుడుపాలెం జడ్పీ హైస్కూల్‌లో జరిగిన సమావేశానికి ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. గురుకుల విద్యాలయంలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ అరవై పరుపులను వితరణగా అందజేసింది. బాటజంగాలపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి యాదవ సంఘం జిల్లా నేత భరణికాన బాబూరావు రూ. నాలుగు వేలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో శాప్ డైరెక్టర్ పీబీవీఎస్ఎన్ రాజు, మాజీ ఎంపీపీ గండి దేముడు, సర్పంచ్ బోను దేముడమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.


అనకాపల్లి బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న మళ్ల సురేంద్ర


లంకెలపాలెంలో డీఈవో, కార్పొరేటర్‌కు మొక్కలందిస్తున్న తల్లులు


పరవాడ పాఠశాల సమావేశంలో ఎంపీపీ వెంకట పద్మలక్ష్మి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి అమోఘం : డీఈవో

లంకెలపాలెం : జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్, టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘమన్నారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యనందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంఈవో సాయి శైలజ, హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ సమావేశాలను నిర్వహించారు.

ఎన్‌జీపాలెం పాల సంఘం అధ్యక్షుడికి సన్మానం


బాబూరావును సత్కరిస్తున్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్

కశింకోట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : నూతనగుంటపాలెం పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గౌతు బాబూరావును విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి గురువారం సత్కరించారు. సంఘం ద్వారా పాడి రైతులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డెయిరీ మేనేజర్ ఇ.శ్రీనివాస్, సూపర్‌వైజర్ కాయల సత్యనారాయణ, సోమవరం పాల సంఘం అధ్యక్షుడు గూడుపు ప్రకాష్, భీమవరం పాల సంఘం అధ్యక్షుడు తురకలపూడి రాజుబాబు, జెర్రిపోతుల నూకునాయుడు, పీలా కిరణ్, ఈశ్వరరావు, కోన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నరసింగరావుపేటలో నేలకొరిగిన భారీ వృక్షం

అనకాపల్లి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నరసింగరావుపేట జీవీ కోటేశ్వరరావు వీధిలో గురువారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ వీధిలోని భారీ వృక్షం అకస్మాత్తుగా కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే పార్కింగ్ చేసి ఉన్న కారు మాత్రం ధ్వంసమైంది. దీనిపై అందిన సమాచారం మేరకు ఈపీడీసీఎల్ అధికారులు అప్రమత్తమై విద్యుత్ వైర్లను తొలగించడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు. జీవీఎంసీ అధికారులు నేలకొరిగిన చెట్టును ముక్కలుగా కట్‌చేసి తొలగించారు.

లూపిన్ పరిశ్రమలో కార్మికుడికి అస్వస్థత

▸▸ ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన ▸▸ పోలీసులు కేసు నమోదు

పరవాడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఫార్మాసిటీలోని లూపిన్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్ పరిశ్రమలో ఓ కార్మికుడు అస్వస్థతకు గురయ్యాడు. మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ప్రమాదానికి సంబంధించి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పరమేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి ప్రాంతానికి చెందిన పి.లక్ష్మణ్‌కుమార్ లూపిన్ పరిశ్రమలో గత కొంతకాలంగా కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ఆయన సి-షిఫ్టు విధులకు హాజరయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు కలిసి ప్రొడక్షన్ బ్లాక్‌లోని రియాక్టర్‌లో ఐసోబ్యూట్రో నైట్రైల్ అనే కెమికల్‌ను చార్జింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో లక్ష్మణ్‌కుమార్ అస్వస్థకు గురై సంఘటనా స్థలంలో వాంతులు చేసుకున్నాడు. అతనిని తోటి కార్మికులు హుటాహుటిన విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పరమేశ్వరరావు వెల్లడించారు. ఈ మేరకు పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లూపిన్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

పక్కాగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు

▸▸ వైద్య సిబ్బందికి డీఎంహెచ్‌వో హైమావతి సూచన


రోగుల ఆరోగ్య సేవలపై ఆరా తీస్తున్న డీఎంఅండ్ హెచ్‌వో హైమావతి

కశింకోట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎం.హైమావతి సూచించారు. గురువారం ఆమె తాళ్లపాలెం పీహెచ్‌సీని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రసవాలు ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.సుమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

▸▸ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ


గాలిభీమవరంలో సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న గండి బాబ్జీ

సబ్బవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆదిరెడ్డిపాలెం, ఎరుకు నాయుడుపాలెం, గాలిభీమవరం, బంగార్మపాలెం గ్రామాల్లో గురువారం టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. శాప్ డైరెక్టర్ పీబీవీఎస్ఎన్ రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, నాయకులు గండి వంశీదీప్, గండి దేముడు, కొటాన అప్పారావు, సాయినాథరావు, వాకాడ కనకరాజు, రేసుపూడి రమణ, దాడి లావణ్య, కన్నంనాయుడు, రాజుకోటి, బలిరెడ్డి అప్పారావు, ఆకుల గణేశ్, గవర అప్పారావు, సత్యనారాయణ, తదిత రులు పాల్గొన్నారు.


కొండుపాలెంలో ఎకరా ప్రభుత్వ భూమి ఆక్రమణ!

▸▸ దర్జాగా సిమెంట్ స్తంభాలు సైతం ఏర్పాటు ▸▸ పట్టించుకోని అధికారులు ▸▸ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక నాయకులు


కొండుపాలెంలో భూమిని ఆక్రమించి సిమెంటు స్తంభాల ఏర్పాటు దృశ్యం

తుమ్మపాల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొండుపాలెం రెవెన్యూ పరిధి సర్వే నంబరు 52లో సుమారు ఎకరా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. సుమారు రెండేళ్ల క్రితం ఈ భూమిని ఆనుకొని సర్వే నంబరు 53/1, 53/2లలో రెండు ఎకరాల 14 సెంట్ల జిరాయితీ భూమిని అనకాపల్లి మండలానికి చెందిన ఒక ఎన్ఆర్ఐ కొనుగోలు చేశాడు. అనకాపల్లి జిల్లాగా ఏర్పడడంతో భూముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో ఈ భూమిని ఆనుకొని ప్రభుత్వ స్థలం ఉండడంతో దానిని సైతం కబ్జా చేసి తన భూమిలోకి కలిపేసుకునే ప్రయత్నం చేశాడు. ఈ భూమి కొండుపాలెం ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో ఎకరా సుమారు రూ.కోటి 20 లక్షల వరకు మార్కెట్ ధర ఉంటుందని అంచనా. స్థానిక నాయకులు ఈ ఆక్రమణ ప్రక్రియను పలుమార్లు అడ్డుకుంటూ వచ్చారు. దీంతో చేసేదేమి లేక ఆక్రమణకు పాల్పడకుండా వెనుదిరిగే ప్రయత్నం చేస్తూ వచ్చాడు. తాజాగా తన జిరాయితీ భూమిని ఆనుకొని ఉన్న ఎకరా ప్రభుత్వ భూమిని ఆక్రమించి సిమెంట్ స్తంభాలు సైతం ఏర్పాటు చేశాడు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న స్థానిక నాయకులకు ఎదురు తిరుగుతూ తన పనితాను చేసుకుంటూ వెళ్తున్నాడు. అయితే కొంతమంది స్థానిక నాయకులకు, అధికారులకు ముడుపులు ముట్ట జెప్పడం వల్లే ఆ వైపుగా ఎవరూ కన్నెత్తి చూడడం లేదని పలువురు స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారుల సైతం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని అంతా కోరుతున్నారు.

విచారణ చేపట్టి భూమిని కాపాడుతాం



అనకాపల్లి మండలం కొండుపాలెంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమికి సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సదరు భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే కేసులు కూడా నమోదు చేసేందుకు వెనుకాడం. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వయంగా పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. - కె.కుమారస్వామి, ఇన్‌చార్జి తహసీల్దార్, అనకాపల్లి

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఆయా ఫీడర్లలో గల పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బవరం, పెదనాయుడుపాలెం, గొల్లలపాలెం, ఆదిరెడ్డిపాలెం, చిన్నయ్యపాలెం, గొర్లివానిపాలెం గ్రామాల్లో ఉద యం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట విద్యుత్ సరఫరా ఉండ దని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పశుగ్రాసం నిల్వపై అవగాహన


పశుగ్రాసంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సౌజన్య

కశింకోట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పశుగ్రాసం నిల్వ చేసే పద్ధతిపై ఏఎస్‌పేట గ్రామంలో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు డాక్టర్ బి.సౌజన్య మాట్లాడుతూ పశుగ్రాసంలో రకాలు, సాగులో మెళకువలను వివరించారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే పశుగ్రాసం పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగబిల్లి పశువైద్యాధికారిణి డాక్టర్ అల్ఫోన్సా జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు, రేషన్ డిపోల తనిఖీ

అనకాపల్లి టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు గురువారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. గాంధీనగరం, తుమ్మపాల, గవరపాలెం, రామజోగిపేట, సతకంపట్టు, గౌరీసంఘం రోడ్డు, నాగవంశంవీధి ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలకు తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తుమ్మపాల వద్ద రేషన్ డిపోలో రికార్డులను పరిశీలించి తూనిక యంత్రం లైసెన్సు సక్రమంగా లేని కారణంగా కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.


పాడేరు: గుత్తులపుట్టులో బాలికలకు మొక్కలందిస్తున్న కలెక్టర్, ఎస్పీ, సబ్‌కలెక్టర్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, తదితరులు



అరకులోయ క్రీడా పాఠశాలలో మాట్లాడుతున్న ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

» జిల్లా స్థాయి మెగా పీటీఎంలో కలెక్టర్ దినేశ్‌కుమార్

పాడేరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. మండలంలో గుత్తులపుట్టులోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి మెగా పేరెంట్ టీచర్స్ మీట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లోని సదుపాయాలు, విద్యాబోధన తదితర అంశాలు ఏవిధంగా ఉన్నాయనేది తల్లిదండ్రులు తెలుసుకోవాలనే లక్ష్యంతోనే ఈకార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా తల్లికి వందనంలో ఒక లక్షా 56 వేల 182 మందికి రూ.20 కోట్ల 30 లక్షల 6 వేల 600 సొమ్మును తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. అలాగే ఈరోజు నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి 95 శాతం తల్లిదండ్రులు హాజరుకావడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్రలో సైతం విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చారని కలెక్టర్ అభినందించారు. పాఠశాలల్లోని విద్యార్థుల భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమ విద్యార్థుల ప్రోగ్రస్ కార్డులను చూస్తున్నారా? అని పలువురు తల్లిదండ్రులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మాట్లాడుతూ.... విద్యాభివృద్ధికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించి, తమ తల్లుల పేరిట మొక్కలు నాటించారు. తర్వాత విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అమిత్‌బర్ధార్, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఎ.స్వామి నాయు డు, డీఈవో పి.బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని, డీఎంహెచ్‌వో టి.విశ్వేశ్వరనాయుడు, ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణారావు, పాఠశాల హెచ్‌ఎం ఎస్.సింహాచలం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితం సార్థకత: జీసీసీ చైర్మన్ కిడారి

పాడేరు: విద్యతోనే జీవితానికి సార్థకత లభిస్తుందని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. స్థానిక బాలసదనంలో గురువారం నిర్వహించిన గురుపౌర్ణమి, మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారికి పెన్నులు, పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని, జీసీసీ డీఎం కృష్ణప్రసాద్, టీడీపీ నేతలు సాగర సుబ్బారావు, కొట్టగుల్లి సుబ్బారావు, పాండురంగస్వామి, జి.మురళీ, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు మండలంలో..

పాడేరురూరల్: మండలంలోని కుమ్మరిపుట్టు ఎంపీపీ స్కూల్, ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరంట్, టీచర్ సమావేశంలో టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. గిరిజన గురుకుల బాలికల రెసిడెన్సియల్ కళాశాల్పడ ముఖ్యఅతిథిగా డీఎస్పీ షేక్ షాహబాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం, సర్పంచ్ ఉషారాణి, డీఎస్పీ షాహబాజ్, ఎస్ఐ సురేశ్, చైల్డ్ రైట్స్ ప్రతినిధి చిన్నిలను సత్కరించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఎంఈవో ఎస్.విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ హెచ్‌ఎం, ఉపాధ్యాయుడు కిల్లు గంగన్నపడాల్, పోలుపర్తి గోవిందరావులను ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వంతాల కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ తురుకు రమాదేవి తదితరులు పాల్గొన్నారు. పాతపాడేరు ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి మణికుమారి,టూరిజం డైరెక్టర్ కిల్లో వెంకట రమేశ్ నాయుడు, కిల్లో కోటిబాబునాయుడు, కోడా వెంకట సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. పలు పాఠశాలల్లో టీడీపీ నాయకులు బొర్రా నాగరాజు, జనసేన పార్టీ నాయకులు వి.గంగులయ్య, ఎంపీపీ ఎస్.రత్నాలమ్మ, ఎస్‌వీ రమణమూర్తి, డప్పోడి వెంకటరమణ, బుద్ద జ్యోతికిరణ్ తదితరులుపాల్గొన్నారు.

అరకులోయలో..

మండల కేంద్రంలో ఉత్సాహవాతావరణంలో పీటీఎం సమావేశాలు జరిగాయి. అరకులోయలో కంఠబౌంసుగుడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, దండకారణ్య కళాశాల, క్రీడా పాఠశాలలో విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్, టీడీపీ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాలలో ప్రిన్సిపాల్ పీఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొన్నుదొర మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో చదవాలన్నారు. ప్రభుత్వం క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మోహన్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డీవీజే కుమార్ ,సీఎహెచ్ స్కూల్‌లో ఎల్‌బీ దయానిధి, కంటబౌంసుగుడ బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్‌ఎం.రాజేశ్వరి,కొత్త భల్లుగుడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.పద్మావతి ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి.

తల్లి దండ్రుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి: ఐటీడీఏ పీఓ

డుంబ్రిగుడ:/ హుకుంపేట: విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి సాధ్యమని ఐటీడీఏ పీఓ అభిషేక్ గౌడ్ అన్నారు. జాముగుడ ఆశ్రమ బాలికల పాఠశాలలో తల్లి దండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డుంబ్రిగుడ కేజీబీవీలో జరిగిన సమావేశంలో అరకు సీఐ హిమగిరి పాల్గొన్నారు. హుకుంపేట మండలంలో పీటీఎం సమావేశాలు ఘనంగా జరిగాయి.

కొయ్యూరులో..

కొయ్యూరు: మెగా పేరెంట్- టీచరు సమావేశాలను మండలంలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పీటీఎం సమావేశాలు నిర్వహించారు. రాజేంద్రపాలెం, రావాణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ పాల్గొన్నారు. తహశీల్దారు, ఎస్ఎల్‌వీ ప్రసాద్, డీటీ కుమారస్వామి, ఎంపీడీవో జీడీవీ ప్రసాద్‌లు కస్తూరిబా గాంధీ, కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పాల్గొన్నారు. తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలకు జ్ఞాపికలను అందచేసి సత్కరించారు. ఉపాధ్యాయులు లేని వం తమర్రి, రేవులకోట, మందపల్లి, పీఎల్ కొత్తూరు పాఠశాలలకు ఏటీడబ్ల్యా చొరవతో సీఆర్‌పీలను నియమించి సమావేశాలు ఏర్పాటు చేశారు.

జి. మాడుగులలో..

జి.మాడుగుల: మండలంలోని మెగా పెరెంట్స్ టీచర్ సమావేశాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉదయం 9గంటల నుంచి ప్రారంభమై ఒంటి గంటతో ముగిశాయి. అనంతరం సహపంక్తి భోజనాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఫొటోషూట్, వారితో పాఠశాలల ఆవరణలో వివిధ మొక్కలు నాటించారు.

పాఠశాల భవనం మంజూరు చేయాలి..

జి.మాడుగుల: మెగా పెరెంట్స్ సమావేశంలో మండలంలోని సింగర్భ పంచాయతీ రచ్చపల్లి ప్రభుత్వ పాఠశాలలో వినూత్నంగా నిరసన చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ గ్రామంలోని పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని ఆందోళన చేశారు. అధికారులు స్పందించి కొత్త భవనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.లక్ష్మణరావు, బి.వెంకటేశ్వర్లు, కల్యాణం పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. బాలికలు, బాలుక గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, తాజంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కోరాబు అనుషదేవి, ఏపీఆర్ కళాశాలలో ఎస్సై వెంకటేశ్వరరావు, కందులగాది ఎంపీఎస్‌లో ఎంఈవో-2 గెమ్మెలి బోడంనాయుడు, బలపం ఎంపీపీ పాఠశాలలో ఎంఈవో-1 పీబీవీవీ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ రామేశ్వరం, ప్రధానోపాధ్యాయులు బీఎస్ఎన్ పడాల్, బి. పడాల్ దాసు, బోనంగి ప్రసాద్, రేలంగి రామలక్ష్మి, ఎన్. సూర్యనారాయణ, సరమండ తిలక్, రామరాజు పడాల్, హెచ్‌డబ్ల్యూవోలు నూకరత్నం, గణేశ్వరరావు, పసుపులేటి వినాయకరావు, కూటమి నాయకులు రీమల ఆనందరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కోరాబు అంగదరావు పాల్గొన్నారు.

సీలేరులో..

సీలేరు: సీలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్స్‌పాల్ వి. శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పేరంట్ మీట్ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ రవీంద్ర, అటవీశాఖ రేంజర్ ఎస్ వెంకటరావు, హోమియో వైద్యాధికారి శృజనారాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు సీలేరు గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల, బాలురు గురుకుల పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, ధారకొండ బాలుర ఆశ్రమ పాఠశాల, దుప్పులవాడ ఎంపీపీ పాఠశాలల్లో మెగా ఘనంగా పేరెంట్, టీచర్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధ్యాయుడు లేకుండా ఈ సమావేశాలెందుకు?

సీలేరు: ఉపాధ్యాయుడులేకుండా తమ పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్ మీట్ ఎందుకంటూ బూసుకొండ గ్రామస్థులు నిలదీశారు. దుప్పులవాడ పంచాయతీ పరిధి బూసుకొండ ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయులు లేక వేసవి సెలవులనంతరం ఇప్పటి వరకు పాఠశాల తెరచుకోలేదు. దీంతో పి ల్లల తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు పలుమార్లు సమస్య విన్నవించినా ఫలితంలేకపోయింది. తమ గ్రామంలోని పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడిని నియమించిన తరువాతే ఈ సమావేశం నిర్వహించాలంటూ పట్టుబట్టారు. వచ్చిన ఉపాధ్యాయుడిని వెనక్కి పంపించేశారు.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: స్థానిక జీటీడబ్ల్యూఏ బాలికల పాఠశాల 1, 2లలతో పాటు జీటీడబ్ల్యూఏ బాలుర పాఠశాల -1)లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక, నృత్య ప్రదర్శనలుఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సీతమ్మ, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి, ఎంఈవో కృష్ణమూర్తి, ఎస్ఐ జె.రామకృష్ణ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పెదబయలులో..

పెదబయలు: మండలంలోని పాఠశాలలు, కళాశాలల్లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందరంగా పాఠశాల ప్రాంగణాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు.

గోమంగిలో వసతుల కోసం తీర్మానం

గోమంగిలోని మినీ గురుకులంలో వసతి గదులు లేక విద్యార్థినులు అవస్థలు పడుతున్నట్టు తల్లిదండ్రులు ఆరోపించారు. పేటీఎం సమావేశాలకు పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు వసతులను పరిశీలించారు. తరగతుల నిర్వహణ, అదే గదిలో నిద్రించటంతో విద్యార్థినులు అసౌకర్యానికి గురి అవుతున్నట్టు గుర్తించారు. ఈ సమస్యలపై తీర్మానం చేసి పంచాయతీ ఉప సర్పంచ్ కూడ మత్స్య కొండబాబు, కొమ్ము బాలరాజుకు ఇచ్చారు. అదనపు గదులు నిర్మించాలనికోరారు.


పాడేరు: కుమ్మరిపుట్టు జరిగిన సమావేశంలో టీడీపీ నేత ఈశ్వరి, తదితరులు


చింతపల్లిలో తల్లులు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న నాయకులు


సీలేరు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం



కొయ్యూరు: వైఎన్ పాకలు పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఫొటోఫ్రేమ్


కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాలలో పీటీఎం సమావేశం


జి. మాడుగులలో సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్


పాడేరు: బాలసదనంలో చిన్నారులతో జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్


ముంచంగిపుట్టులో జరిగిన పీటీఎం సమావేశంలో సీఐ, అతిథులు

పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టాలని..

మండలంలోని మారుమూల బొంగరం పంచాయితీ చిత్రకాయపుట్టులో ఎంపీపీ పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.ఈ పాఠశాల భవనంలోకి వర్షం నీరు రావడంతో 40 మంది విద్యార్థులు కూర్చోవడానికి అవస్థలు పడుతున్నారని తెలిపారు.అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టాలని జీఎస్‌యూ నేత బాబుజీ, ఆనంద్, మోహనరావు, మత్స్యలింగం, గ్రామస్థులు కోరారు.

గూడెంకొత్తవీధిలో

గూడెంకొత్తవీధి: గిరిజన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని స్థానిక సీఐ వర ప్రసాద్ అన్నారు. స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఎంవీ రమణ, టీడీపీ మండలాధ్యక్షుడు ముక్కలి రమేశ్ పాల్గొన్నారు.


హుకుంపేటలో తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్


డుంబ్రిగుడలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ అభిషేక్ గౌడ్


పెదబయలు:గోమంగిగురుకులంలో తీర్మాన పత్రంతో తల్లిదండ్రులు

మెలకువలతో పంట దిగుబడులు: డీఆర్‌సీ ఏడీసీ


లగిశపల్లిలో వరి నారుమడులను పరిశీలిస్తున్న డీఆర్‌సీ సిబ్బంది, శాస్త్రవేత్తలు తదితరులు

పాడేరురూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంత రైతులు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించాలని డీఆర్‌సీ ఏడీఏ బి.ప్రభాకర్ సూచించారు. డయాగ్నోస్టిక్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా గురువారం మండలంలోని లగిశపల్లి గ్రామంలో వరి నారుమడులను డీఆర్‌సీ సిబ్బంది, డాట్ సెంటర్ శాస్త్రవేత్త, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆప్రభాకర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో మెలకువలు పాటిస్తే సాగు ఖర్చు తగ్గి మంచి దిగుబడులు సాధ్యమని తెలిపారు. ముఖ్యంగా విత్తన శుద్ధి చేయాలన్నారు. వరి కొనలు తుంచి నాటడం వల్ల కాండం తొలిచే పురుగు నివారణ వీలుపడుతుందన్నారు. పొలంలో కాలి బాటల ఏర్పాటు చేయడం వల్ల వరిపై దోమపోటు నియంత్రణ వీలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్ర వేత్త డాక్టర్.ప్రదీప్‌కుమార్, డీఆర్‌సీ వ్యవసాయ అధికారి ఎల్‌ఆర్‌బీ పాత్రుడు, వీఏఏ ఎల్.వినోద్, మాసాడ మహేశ్‌బాబు, దీసరి సత్యారావు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గురుకుల్లో విద్యార్థులకు సీట్లు పెంచాలి


ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోకు వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాడేరురూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురుకుల విద్యా విభాగం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంట్రన్స్ ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులకు అదనపు సీట్లు కల్పించి ప్రవేశాలు కల్పించాలని కోరుతూ గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో డాక్టర్.ఎం జే.అభిషేక్ గౌడకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతిలో 60 శాతం పైగా మార్కులు సాధించిన వారికి మాత్రమే కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సీటు కేటాయించాలన్న నిబంధన వల్ల గిరిజన విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. కళాశాలల్లో సీట్లు అదనంగా పెంచాలని, గురుకుల బాలికల పాఠశాలలను కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కార్తీక్‌శ్రీను, పి.జీవన్‌కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు పి.చిన్నారావు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ప్రసవాలు సురక్షితం

చింతపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలని స్త్రీవైద్యనిపుణులు డాక్టర్ ఎస్. వాసవి అన్నారు. గురువారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అబియాన్ కార్యక్రమంలో భాగంగా 198 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లు చేశారు. ఈ సందర్భంగా స్త్రీ వైద్యనిపుణురాలు మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో ఒక్కసారైన స్కానింగ్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్యనిపుణులు శ్రీలత, సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

'కోట్నాపల్లి క్వారీపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి'

హుకుంపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోట్నాపల్లి పంచాయతీలో నల్లరాయి క్వారీలో అనుమతులకు సహకరించిన అధికారులపై సీబీఐ విచారణ చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘంజిల్లా ప్రతినిధి టి. కృష్ణారావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కోట్నాపల్లి నల్లరాయి క్వారీ నిర్వహణపై తాము తొలుత నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నామన్నారు. అప్పట్లో విశాఖ ఉమ్మడి జిల్లా కలెక్టర్, పీవో సబ్‌కలెక్టర్లు ఈ క్వారీని ఎన్‌హెచ్‌ఈ 516 రోడ్డు నిర్మాణ అవసరాలకు అనుమతులు ఇస్తున్నట్టు ప్రకటించారన్నారు. ప్రస్తుతం క్వారీ అనుమతులు ముగిసినా యథావిధిగా తవ్వకాలు చేపడుతున్నారన్నారు.

గొందివలస-ఏఓబీ రహదారి మూసివేత

అరకులోయ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అరకులోయ మండలం చినలబుడు పంచాయతీ పరిధి గొందివలస గ్రామం నుంచి ఏఓబీ వరకు ఉన్న కిలోమీటరు రహదారిలో శుక్రవారం నుంచి రెండు వారాల పాటు రాకపోకలు నిలిపివేస్తునట్లు గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గొందివలస నుంచి ఒడిశా(అంపావలి)వర కు వెళ్లే ఈ రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో శుక్రవారం నుంచి పనులు ప్రారంభిస్తున్నందున రాకపోకలు నిలిపివేస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

పాడేరురూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పాడేరు డివిజన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున వివిధ మండలాలకు 11వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలోని అన్ని గ్రామాలకు, చింతపల్లి 33 కేవీ ఫీడర్ మరమ్మత్తుల నేపథ్యంలో జీకేవీధి, దుమ్మరేవులు, కొంగపాకలు, సప్పర్ల, దారకొండ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. జి.మాడుగుల మండలంలోని నుర్మతి, భీరం, సింగర్భ, వంతాల గ్రామాలకు, కొయ్యూరు మండలంలో కాకరపాడు మాకవరం, చింతలపూడి పంచాయతీలలో గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకొంటుందని పేర్కొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం విడుదల చేయాలి

చింతపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనం విడుదల చేయాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సీహెచ్ సీతామహాలక్ష్మికి ఎంపీటీసీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులకు గత మూడేళ్లగా గౌరవ వేతనం అందలేదన్నారు. మరో ఏడాదిలో పదవీ కాలం ముగుస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఆమె కోరారు.

'టీడీపీ మండల కమిటీ స్థానికంగానే నిర్వహించాలి'

కొయ్యూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల కమిటీ ఎన్నిక కొయ్యూరులోనే నిర్విహించాలని పరిశీలకుడిని పార్టీ ముఖ్య నేతలు కోరారు. గురువారం ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. మండలంలోని 33 పంచాయతీల గ్రామ కమిటీల ఎన్నికలు పూర్తయిన వెంటనే మండల కమిటీ ఎన్నిక నిర్వహించాలని పరిశీలకులను పలువురు కోరారు.ఈ ఎన్నిక షెడ్యూల్ ప్రకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జి. సత్యనారాయణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీరామూర్తి, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు దుచ్చరి చిట్టిబాబు, నేతలు లోత భీమరాజు, అనిశెట్టి చిరంజీవి, కొర్రు రామూర్తి, కాకురు చంద్రరావు, శ్రీరాములు, సాంబశివ, గోవిందు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా వాహన తనిఖీలు

ముంచంగిపుట్టు, జులై 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన జంక్షన్ల వద్ద పోలీసు బలగాలు మోహరించాయి. అ టుగా రాకపోకలు సాగించే వాహనాలను, ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. గురువారం మండల కేంద్రంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సీఆర్‌పీఎఫ్, ఏపీఎస్పీ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రా మకృష్ణ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించరాదన్నారు.

ఘనంగా మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు

అనంతగిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలికల-2 పాఠశాలలో హెచ్‌ఎం మంగమ్మ ఆధ్వర్యంలోని గిరిజన సంప్రదాయం అనుసరిస్తూ మెగా పేరంట్స్ సమావేశం నిర్వహించారు. కొత్తవలస బాలురు పాఠశాలలో హెచ్‌ఎం అప్పలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తల్లుల నుంచి విద్యార్థులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీ.మాణిక్యం, జడ్పీటీసీ గంగరాజు, ఉపాధ్యాయులు భాస్కరరావు, సోమర, మత్స్యలింగం, తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో గాయపడిన ముగ్గురు గిరిజనులు

అనంతగిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీంపోల్ పంచాయతీ సరియాపల్లి రెవెన్యూ పరిధిలో భూమిపై ఘర్షణ నెలకొని ముగ్గురు గిరిజనులకు గాయాలయ్యాయి. గురువారం భూమి వద్ద గుమ్మడి లక్ష్మణ్‌రావు, గుమ్మడి రామకృష్ణ, గుమ్మడి రాముపై మరో వర్గానికి చెందిన ఎం. అప్పలకొండ, తదితరులతో కలిసి దాడి చేశారని లక్ష్మణరావు అనంతగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్ఐ డి.శ్రీనివాసరావు భీంపోల్ చేరుకుని, విచారణ ప్రారంభించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

ఘనంగా గురు పౌర్ణమి పూజలు

చింతపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి పురస్కరించుకుని ఆలయంలో సాయి బాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అర్చకుడు నిత్యానంద స్వామి, వర్తక సంఘం అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి జోగేశ్వరరావు, పెదిరెడ్ల బేతాళుడు, గ్రామ యువత తా డి రమణ, శ్రీను, మత్స్యరాజు, యర్రం శెట్టి బుజ్జి, మాధవి పాల్గొన్నారు.


డుంబ్రిగుడ: కించుమండలో

హుకుంపేట: మండలంలోని తడిపుట్టు పంచాయతీ గడుగుపల్లి సమీపంలోని సత్య సాయి బాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి శత జయంతి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడుగు పల్లి నుంచి హుకుంపేట మోదకొండమ్మ ఆలయం వరకు శోభా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సీలేరు: స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, శ్రీలక్ష్మీగణపతి హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు.మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు.

డుంబ్రిగుడ: మండలంలోని కించుమండ సంత బయలు గ్రామంలో సాయి నాధునికి ఘనంగా పూజ లు చేశారు. పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. జి.మాడుగుల: స్థానిక సాయి బాబా ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురి గిరిజన పూజారులకు సన్మానం చేశారు.


చింతపల్లిలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు


జి. మాడుగులలో పూజల్లో పాల్గొన్న భక్తులు

జి.మాడుగుల జీసీసీ మేనేజర్‌గా బాబూరావు



జి.మాడుగుల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గిరిజన సహకార సంస్థ (జీసీసీ) మేనేజర్‌గా గంజాయి బాబూరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డి.బాబూరావు ఏలూరు జిల్లా కుక్కునూరు బ్రాంచి మేనేజర్‌గా బదిలీ అయ్యారు. దీంతో శ్రీశైలంలో పని చేసిన జి. బాబూరావు ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు పలువురు సేల్స్‌మేన్లు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఈసందర్భంగా తెలిపారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి



షిర్డీసాయిబాబాకు పూజ చేస్తున్న చింతకాయల పద్మావతి

నర్సీపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని షిర్డీసాయి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, చింతకాయల రాజేశ్ బాబాను దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పెదిరెడ్ల చింతు, ఉపాధ్యక్షుడు బొంతు రమేశ్, కార్యదర్శి డాక్టర్ రామచంద్రరాజు, ట్రెజరర్ లంక ఈశ్వరరావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదిలావుంటే, బలిఘట్టం పాలకపాటి గురుదేవుల ఆశ్రమంలో గురు పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో సామూహిక పూజలు చేయించారు.. వందలాది మంది స్వామి వారిని దర్శించుకొని అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మత్స్యకార దినోత్సవం



ఉత్తమ మత్స్య రైతును సన్మానిస్తున్న మత్స్య శాఖాధికారిణి

నర్సీపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ మత్స్య రైతుగా నర్సీపట్నం స్వదేశీ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సావల్ల గురయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారిణి టి.నామణి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలు, చెరువుల అభివృద్ధి గురించి వివరించారు.

ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

నర్సీపట్నం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి కోర్టు సముదాయంలో గురువారం బార్ అసోసియేషన్ పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికల అధికారి పొక్కునూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో పాత పాలకవర్గాన్నే తిరిగి కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అధ్యక్షులుగా మెట్టా ప్రభాకరరావు, కార్యదర్శిగా అనిమిరెడ్డి శివకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కోసూరి అప్పలనాయుడు, సంయుక్త కార్యదర్శిగా వాసవి దత్తా, కోశాధికారిగా కేవీ రమణ, లైబ్రేరియన్‌గా ఎం.గోవర్ధన్‌గిరి ఎంపికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొక్కునూరి నరసింహం, గొలుసు శంకరరావు, రావాడ సత్యనారాయణ, కేఆర్‌వీ సత్యనారాయణ, బుల్లిదొర, ఎస్‌కే నాయుడు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని అంతా అభినందించారు.



శివపురం పాఠశాలలో విద్యార్థికి బ్యాగ్, బూట్లు అందిస్తున్న పద్మావతి



బూరుగుపాలెం హైస్కూల్‌లో బహుమతులు అందిస్తున్న తహసీల్దార్



వేములపూడి మోడల్ స్కూల్‌లో పేరెంట్స్‌కు జ్ఞాపిక అందిస్తున్న రమణమ్మ

ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్య

▸▸ మెగా పేరెంట్- టీచర్ మీట్‌లో స్పీకర్ అయ్యన్న

కృష్ణాదేవిపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : చదువులో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఈ దిశగా పిల్లలను తీర్చిదిద్దేందుకు ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు కృషి చేయాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. గొలుగొండ మండలంలోని ఏఎల్‌పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం జరిగిన మెగా పేరెంట్- టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే వివిధ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వీటన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆర్డీవో వీవీ రమణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఈవోలు మూర్తి, సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ నాయకుడు రాజాన సూర్యచంద్ర సర్పంచ్ లోచల సుజాత, టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, హెచ్ఎం కృష్ణప్రసాద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లగుడు రాజులునాయుడు, టీడీపీ నాయకులు బొడ్డు జమీలు, పెట్ల నారాయణమూర్తి, గొంప వాసు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే, పలు పాఠశాలల్లో జరిగిన సమావేశాలకు ఎస్ఐ వై.తారకేశ్వరరావు హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీహరి, అదనపు ప్రిన్సిపాల్ రుత్తల గంగరాజు, హెచ్ఎంలు శ్రీనివాస్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను ఘనంగా నిర్వహించారు. జోగంపేట, కొత్తఎల్లవరం, చీడిగుమ్మల, పాకలపాడు, కొత్తమల్లంపేట, గుండుపాల, బాలయోగి గురుకుల కళాశాల, కేజీబీవీ హైస్కూళ్లతో పాటు అన్ని గ్రామాల్లో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ సమావేశాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వక్తలు విద్యాభివృద్ధి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సమావేశాల్లో ఎంఈవో మూర్తి, సత్యనారాయణ, నాయకులు కొల్లి సత్తిబాబు, సుర్ల బాబ్జి, గుడివాడ మురళి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నర్సీపట్నం మండలంలో...

నర్సీపట్నం : ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలను పండగ వాతావరణంలో నిర్వహించారు. మునిసిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో, శివపురంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల, బలిఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమాశాలకు ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి రమణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని, పిల్లలను తల్లిదండ్రులు ఈ పాఠశాలల్లో చేర్పించాలని వారు కోరారు. ఇదిలావుంటే, బలిఘట్టం జడ్పీహెచ్ పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరైన వారికి అరటి ఆకులలో భోజనం వడ్డించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ రామారావు, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంఈవోలు తలుపులు, నాగేంద్రలతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఏఎల్‌పురం హైస్కూల్‌లో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం అర్బన్ : మండలంలోని వేములపూడి, అమలాపురం, గబ్బాడ, ఎరకన్నపాలెం, చెట్టుపల్లి, ధర్మసాగరం, దుగ్గాడ, నీలంపేట గ్రామాల్లో మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలు కోలాహల వాతావరణం నడుమ సాగాయి. వేములపూడిలో నిర్వహించిన సమావేశానికి నర్సీపట్నం జడ్పీటీసీ సభ్యులరాలు సుకల రమణమ్మ, ఎంపీటీసీ-1 బోళెం రామ్‌ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాలల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాకవరపాలెం మండలంలో...

మాకవరపాలెం : మండలంలోని పలు పాఠశాల్లో మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలను ఘనంగా నిర్వహించారు. బూరుగుపాలెం హైస్కూల్‌లో తహసీల్దార్ వెంకట రమణ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగాను అనేక పథకాలు ప్రవేశపెట్టినట్టు చెప్పారు. మాకవరపాలెం హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలల్లో ఈ సమావేశాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎంఈవో మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భారత్‌శ్రీ, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి, బూరుగుపాలెం సర్పంచ్ వోబ్బలరెడ్డి రమణ, ఆయా విద్యాలయాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నాతవరం పాఠశాలలో విద్యార్థులకు బాగులు పంపిణీ చేస్తున్న నేతలు



రావణాపల్లి పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న చైర్మన్

నాతవరం మండలంలో...

నాతవరం : మెగా పేరెంట్- టీచర్స్ సమావేశాలను మండలంలోని పలు పాఠశాలల్లో కోలాహల వాతావరణం నడుమ నిర్వహించారు. నాతవరం ప్రాథమిక పాఠశాలలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ వేణుగోపాల్ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. అనంతరం దాతలు పైల వెంకునాయుడు, కెఎస్ఆర్ టీమ్ సభ్యులు సమాకూర్చిన స్కూల్ బ్యాగులు, పుస్తకాలకు విద్యార్థులకు అందజేశారు. అలాగే నాతవరం హైస్కూల్‌లో తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. అనంతరం ఈ ఏడాది టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన ప్రేమ్‌కుమార్‌ను సత్కారించారు. ఈ సమావేశాల్లో మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, ఎన్ విజయ్‌కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంగారు సూరిబాబు, పైల సూరిబాబు, ఇటంశెట్టి సీతారామ్మూర్తి, రాష్ట్ర పామ్ ఆయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైల పోతురాజు, ఎంఈవో కె.వరహాలబాబు, హైస్కూల్ హెచ్ఎం కె.సత్యనారాయణ, మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మృదుబాషిణి, ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ యంత్ర పరికరాల మేళా

నర్సీపట్నం, జూలై 10(ఆంధ్రజ్యోతి) : పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో వ్యవసాయ యంత్ర పరికరాల మేళాకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం మేళాను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు పర్యవేక్షించారు. నర్సీపట్నం, పాయకరావుపేట ఏడీఏలు శ్రీదేవి, ఉమాప్రసాద్‌లను ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు చేశారు. రైతులు యంత్రీకరణ మేళాను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి రమణ, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మోహన్‌రావు

హరిదాసుకు సన్మానం



మాకవరపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : గురు పౌర్ణమి సందర్భంగా హరిదాసు షైచర్ల రామదానును బీజేపీ నాయకులు గురువారం ఇక్కడ సత్కరించారు. నాయకులు మర్నినాయుడు, అడిగర్ల రాంబాబు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు



కొత్తపెంట దేవానంద ఆశ్రమంలో పూజలు చేస్తున్న బూడిముత్యాలనాయుడు

కె.కోటపాడు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : షిర్డీ సాయి బాబా ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. కె.కోటపాడు సాయిబాబా ఆలయంలో లక్ష యాలకులతో ప్రత్యేక అర్చన చేపట్టారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వేగి రామారావు, యాళ్ల సాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: మండలంలోని రైవాడ, వాకపల్లి, తెనుగుపూడి గ్రామాల్లో షిర్డీ సాయి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రైవాడలో అర్చకుడు అఖిల్ స్వామివారికి పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

కొత్తపెంటలో చాతుర్మాస్య మహావ్రతం

దేవరాపల్లి: మండలంలోని కొత్తపెంట దేవానం ఆశ్రమంలో చాతుర్మాస్య మహావ్రతం గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి బూడిముత్యాలనాయుడు దేవానంద స్వామీజీని దర్శించుకున్నారు. బ్రహ్మ విద్యానంద గిరి స్వామి, (షోలాపూర్), సిద్ధ చైతన్యానంద గిరిస్వామి, విష్ణు దేవానంద స్వామి, కొత్తపెంట సర్పంచ్ రొంగలివెంకటరావు, రెడ్డి పైడం నాయుడు, దేవానంద దివ్య జీవన ట్రస్టు సభ్యులు ఊరేగింపుగా ఆశ్రమాన్ని చేరుకున్నారు.

మాడుగుల రూరల్: వీరవిల్లి అగ్రహారంలో శ్రీనివాస భరణి శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ, షిర్డీసాయిలకు ప్రత్యేకంగా పూజలు జరిపించారు. మజ్జి ఈశ్వరరావు, రాజా, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


మాడుగుల: స్థానిక షిర్డిసాయి ఆలయంలో పూజలు నిర్వహించారు. రాత్రి 7:30 గంటలకు షిర్డిసాయి నామ సంకీర్తన అనంతరం హారతి, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రావికమతం: కొత్తకోట, రావికమతం గ్రామాల షిర్డీ సాయిబాబా ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. కొత్తకోటలో ఆలయ కమిటీ సభ్యులు కేదారిశెట్టి సర్వేశ్వరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం తెల్ల వారుజామున నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమాలు చేపట్టారు.

ఘనంగా మరిడిమాంబ పండగ

రావికమతం: మండలంలో కొత్తకోట గ్రామంలో మరిమాంబ తల్లి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ ఊరేగింపు నిర్వహించారు.

9వ అదనపు జిల్లా జడ్జికి సన్మానం



మాట్లాడుతున్న బదిలీపై వెళుతున్న జడ్జి రత్నకుమార్

చోడవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అదనపు జిల్లా జడ్జిగా చోడవరంలో పనిచేయడం ఆనందం కలిగించిందని 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. రత్నకుమార్ తెలిపారు. రత్నకుమార్‌కు విశాఖపట్నం 12వ అదనపు జిల్లా కోర్టు జడ్జిగా బదిలీ అయింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో జిల్లా జడ్జికి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి 10వ అదనపుజిల్లా కోర్టు జడ్జి నరేశ్, స్థానిక ప్రిన్సిపల్ సీనియర్, జూనియర్ కోర్టు జడ్జిలు గౌరీశంకర్, సూర్యకళలతో పాటు ఏపీపీ ఉగ్గిన వెంకటరావు, అల్లు గిరిధర్, వేసలపు వెంకటరావు, గిరిధర్‌బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కామిరెడ్డి వెంకటరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

వడ్డాది సంత స్థలంలో కంచె ధ్వంసం

బుచ్చెయ్యపేట జూలై10 (ఆంధ్రజ్యోతి): మండలంలో వడ్డాది వారపు సంత స్థలం ఆక్రమణకు లోనుకుండా ఏర్పాటుచేసిన స్తంభాలు, కంచెను కొందరు దుండగలు ధ్వంసం చేశారు. దీనిపై బుచ్చెయ్యపేట పోలీసు స్టేషన్‌లో సర్పంచ్ కామాలక్ష్మి పిర్యాదు చేశారు.



ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కొత్తూరు స్కూల్ విద్యార్థినులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు



కె.కోటపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా

▸▸ ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులను చేర్పించండి

▸▸ పేరెంట్ టీచర్ మీట్‌లో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు చక్కని భవిష్యత్తు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఈస్థితిలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చదివించాలని ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక కొత్తూరు జడ్పీ బాలికల హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో ట్రిపుల్ ఐటీకి ఎంపికైన 11మంది విద్యార్థినులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, ఎండీవో ఆంజనేయులు, ఎంఈవో సింహాచలం, గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, మాజీ ఎంపీపీ పెదబాబు, జనసేననాయకులు సిరిపురపు రమేష్, టీడీపీ నాయకులు సకురు కోటేశ్వరరావు, ఎర్రంశెట్టి చిన్న, మూలినాయుడు, సేనాపతి శ్రీను, హెచ్ ఎం ఐ.వి. రామిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మ సత్య సత్తిబాబు , విద్యార్థినుల తల్లిదండ్రులు హాజరయ్యారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొత్తూరు బాలికల హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక మహతి స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యనారాయణ రాజు, ఉపాధ్యాయులు పా ల్గొన్నారు. ఉషోదయ కాలేజీల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను చైర్మన్ రమణాజీ సత్కరించారు. కాలేజీ డీన్ ఎస్.వీ. వాసు, లెక్చరర్లు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు.

బుచ్చెయ్యపేటలో..

బుచ్చెయ్యపేట:వడ్డాది జూనియర్ కాలేజీలో జరిగిన తల్లికి వందనం కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే రాజు,స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు. వడ్డాది, గున్నెంపూడి తదితర పలు పాఠశాలల్లో పీఎంఎం సమావేశాలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, ఎంపీపీ నాగేశ్వరి దేవి, ఎంఈవో బుద్ధ కాశీవిశ్వేశ్వరరావు, డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ పాల్గొన్నారు. సీతయ్యపేట హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో సర్పంచ్ వజ్రపు ఇందిరా శ్రీను పోటీలు పాల్గొన్నారుజ చైర్మన్ మహేశ్, ఇన్ చార్జి హెచ్ఎం మురళీధర్, నందవరపు రాజుబాబు, కొండపల్లి సత్యారావు, పంచాయతీ కార్యదర్శి సురేశ్, పద్మ యలమర్తి సతీశ్ పాల్గొన్నారు.

చీడికాడలో..

చీడికాడ: విద్యకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన డా.బీఆర్ అంబేద్కర్‌ని విద్యార్థులుఆదర్శంగా తీసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంచాల మోడల్‌స్కూల్, కేజీబీవీల్లో జరిగిన మెగా పేరెంట్స్‌డేలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కేవీఎల్ఎన్ మూర్తి, ఎంపీడీవో హేమసుందరరావు, ప్రిన్సి పాల్ చెర కాపు వెంకటలక్ష్మి, పాఠశాల చైర్మన్ బి.నారాయణ మూర్తి, వైస్‌చైర్మన్ రొంగలి దేముడునాయుడు, టీడీపీ నాయకులు పోతల చిన్నం నాయుడు, గండి ముసలినాయుడు పాల్గొన్నారు.ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన ద్వారపురెడ్డి సుధీర్, సోమిరెడ్డి యశశ్విని, సింగిల్‌స్టార్స్ అయిన పాలకుర్తి లహరి, కోళ్ల శేఖర్, ఓల్డ్ స్టూడెంట్ బండారు హేమంత్‌లను ఎమ్మెల్యే బండారు సన్మానించారు. జాతీయ స్థాయిలో అవార్డు సాధించిన ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి సన్మానించారు.

రావికమతంలో..

రావికమతం: మాట ప్రకారం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కుటుంబంలో అందరి చిన్నారులకు తల్లికి వందన పథకం ఆమలు చేశారని ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు అన్నారు. రావికమతం, కొత్తకోట జడ్పీ హైస్కూల్స్‌లో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ సమావేశాలల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం రావికమతం జడ్పీ హైస్కూల్‌లో ట్రిపుల్ ఐటీకి , ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే సత్కరించారు. టీడీపీ నేతలు రాజాన కొండనాయుడు, కోట నీలవేణి, రావికమతం ఉప సర్పంచ్ గంజి మోదునాయుడు, గొంప ఎంపీటీసీ సభ్యుడు గంజి సూర్యనారాయణ, తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో వెంకన్న బాబు, ఈవోపీఆర్‌డీ సీతారామస్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కె. కోటపాడులో..

కె.కోటపాడు: పిండ్రంగి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఈ ఏడాది అధిక శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రిన్సిపాల్ పి. నాగమణిని తల్లిదండ్రులు అభినందించారు. ఎంపీడీవో సాంబశివరావు, తహశీల్దార్ భుజంగరావు, ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేశ్, టీడీపీ నాయకులు సబ్బవరపు రామునాయుడు, కన్నూరు సూర్యనారాయణ, ఉపాధ్యాయులున్నారు.

మాడుగులలో..

మాడుగుల రూరల్ : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ కింతలి జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ భవాని, ఎంపీటీసీ సన్యాశిరావు, హెచ్ఎం ప్రభాకరరావు, కూటమి నాయకులు జగ్గారావు, దేముడు, రమేశ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల: స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల(గెడ్డబడిలో హెచ్ఎం కొప్పోజి శ్రీనివాసరావు, సూర్యనారాయణలు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ ఎంపీపీ పెదబాబు, సర్పంచ్ యడ్ల కళావతి, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, సెయింటన్స్ ఇంగ్లీష్ మీడియం, శివయ్య, అమర్ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎంఈవో దేముడమ్మ, హెచ్ఎం ముత్యాలనాయుడు, లూర్థుమేరి, శేషు, సరోజిని, పుట్టా కొండలరావు, సునీత, జ్యోతి పాల్గొన్నారు.

రోలుగుంటలో..

రోలుగుంట : ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరేంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేకాధికారి మనోహర్, ఎంపీడీఓ కె.నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగమ్మ. ఎస్సై రామకృష్ణారావు, ఎంపీటీసీ రామకృష్ణ, సర్పంచ్ వరలక్ష్మి పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లిజరిగిన సమావేశంలో మాజీ నన్నయ వైస్ చాన్సలర్ ముర్రుముత్యాలనాయుడు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మీదేవీ, ఎస్.ఐ. మల్లేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కెజీబీవీలో భువన మాధురి విద్యార్థులతో పాదభివందనం చేయించారు. కాశీపురంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పెంటమ్మ, మొల్లి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బుచ్చెయ్యపేట: మండలంలో వడ్డాది, రాజాం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరపరాకు అంతరాయముంటుందని ఏఈ సోమరాజు తెలిపారు. వడ్డాది, బంగారుమెట్ట లోపూడి, పిడి పాలెం, కోమ్మళ్ళపూడి, కేపీ అగ్రహారం, గున్నెంపూడి, బుచ్చెయ్యపేట, దిబ్బిడి వినియోగదారులు సహకరించాలన్నారు.


విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



రోలుగుంట సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న చీఫ్ జనరల్ మేనేజర్ విజయ లలిత

రోలుగుంట, జూలై 10(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యలపై సకాలంలో సిబ్బంది స్పందించి పరిష్కరించాలని ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ విజయ లలిత ఆదేశించారు. గురువారం స్థానిక 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ జి.ప్రసాద్, నర్సీపట్నం డివిజన్ డీఈ అప్పారావు, ఏడీ త్రినాధరావు, ఏఈ రమేష్, జేఎల్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

స్వామీజీలకు సన్మానం



స్వామీజీలను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చీడికాడ, జూలై 10 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా మండలంలో జి.కొత్తపల్లి ఆశ్రమంలో ఉంటున్న ఇద్దరు స్వామీజీలను బీజేపీ మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు పాతాళం బాలకృష్ణ ఏర్పాటుచేసి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మేడపురెడ్డి శ్రీనివాసరావు, కొల్లి ప్రకాశ్, చిరువూరి శివాజీరాజు, కొల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'జగన్ అంటే కూటమి నేతలకు భయం'

దేవరాపల్లి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బయట అడుగు పెడితే కూటమి నాయకుల్లో దడ పుడుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి. ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువలో వైసీపీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ జిల్లా వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంటరీ వైసీపీ సమన్వయ కర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్టీ పరిశీలకులు శోభా హైమావతి, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

పర్సన్ ఇన్‌చార్జిగా త్రినాధరావు

మాడుగుల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మాడుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పర్సన్ ఇచ్‌చార్జిగా గ్రామానికి కొట్నాల త్రినాధరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన మెంబర్లు కర్రి లక్ష్మీరావు, మాటూరి మంగమ్మ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జనసిరి.. సింహగిరి

సింహగిరి ప్రదక్షిణ పూర్తి చేసిన భక్తులు, ఆలయ ప్రదక్షిణకు వచ్చిన వారితో కిటకిటలాడిన దేవస్థానం పరిసరాలు


ఆలయ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు


క్యూ లైన్‌లో సొమ్మసిల్లి పడిపోయిన మహిళను తీసుకువెళుతున్న బంధువులు


సింహాచలేశుని దర్శనం కోసం క్యూ లైన్లలో వేచివున్న భక్తులు

సింహగిరి ప్రదక్షిణను పూర్తి చేసిన భక్తులు, గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రదక్షిణకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాది మంది జనంతో సింహాద్రి అప్పన్న స్వామి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. సింహగిరిపై ఏ మూలన చూసినా జనసిరితో నిండిన భక్తుల సందోహమే కనిపించింది. ఆషాఢ పౌర్ణమి పర్వదినాన సింహాచలేశుని ఆలయం చుట్టూ 32 ప్రదక్షిణలు చేస్తే సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్ల ప్రదక్షిణ చేయడం ద్వారా లేదా ఒకసారి భూ ప్రదక్షిణ చేయడం వల్ల కలిగే పుణఫలం దక్కుతుందన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆలయ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు.

-సింహాచలం/ఆంధ్రజ్యోతి


సింహాచలంలో భక్తజన సందోహం


సింహగిరిపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అయోధ్య బాలరాముడు


అప్పన్న స్వామి దర్శనానంతరం ఆలయం నుంచి బయటకు వస్తున్న భక్తులు


దర్శనానంతరం సింహగిరి పైనుంచి కిందకు వచ్చేందుకు బస్సుల వద్ద భక్తుల రద్దీ


సింహాచలం నుంచి గోపాలపట్నంకు వచ్చే మార్గంలో ఉన్న భక్తులు


తొలిపావంచా వద్ద కొబ్బరి చిప్పలను లారీల్లోకి లోడింగ్ చేస్తున్న ఎక్స్‌కవేటర్లు


గిరి ప్రదక్షిణ ముగించుకుని గోశాల నుంచి వేపగుంటకు నడుచుకొని వస్తున్న భక్తులు

శాకంబరి అలంకరణలో వరమహాలక్ష్మి

పాయకరావుపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న చిట్టూరి మెట్రో ప్రాంగణంలో కొలువైన వైకుంఠ నారాయణ సహిత వరమహాలక్ష్మి అమ్మవారు గురువారం ఆషాఢ పౌర్ణమి పురస్కరించుకుని శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్ర కుంకుమ, విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


శాకంబరిదేవిగా దర్శనమిస్తున్న వరమహాలక్ష్మి అమ్మవారు

వైసీపీలో కలకలం

... 5వ పేజీ తరువాయి

సుభద్ర వ్యవహారశైలిపై కొందరు ఫిర్యాదులు చేశారు. జడ్పీటీసీ సభ్యులే కాదు...ఉమ్మడి జిల్లాలో చాలామంది నేతలు చైర్‌పర్సన్‌ను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. మరో ఏడాది మూడు నెలలు మాత్రమే తమ పదవీకాలం ఉందని, అయినా జడ్పీటీసీ సభ్యులుగా ఏమి సాధించలేకపోయామని వాపోయారు. ఇదే విషయం శుక్రవారం సమావేశంలో చెప్పాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. కాగా జడ్పీ చైర్‌పర్సన్ తరపున కొందరు రంగంలోకి దిగి సభ్యులకు ఫోన్ చేసి వివాదాలు ఎందుకు?..కలిసి కూర్చుని మాట్లాడుకుందామని కోరినట్టు ప్రచారం సాగుతుంది.

వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ శాఖ నిర్వీర్యం

» హోం మంత్రి వంగలపూడి అనిత

ఎస్.రాయవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం పోలీస్ శాఖను నిర్వీర్యం చేసిందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలోని అడ్డరోడ్డులో నక్కపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం శక్తి టీమ్‌లకు ఫిన్‌వెస్కో క్యాపిటల్ ఇండియా కంపెనీ సీఎస్‌ఆర్ నిధుల ద్వారా అందించిన పది ద్విచక్రవాహనాలను మంత్రి అనిత, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీసీ కెమెరా, డ్రోన్ వంటి టెక్నాలజీని పోలీసులకు సమకూర్చామన్నారు. శక్తి యాప్ ద్వారా వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ సీసీ కెమెరాలతో ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదాలకు గురైన బాధిత కుటుంబాలకు వేగంగా మేలు జరుగుతుందన్నారు. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణలో హోం మంత్రి, ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మోహనరావు, నర్సీపట్నం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, సీఐలు రామకృష్ణ, కుమార్‌స్వామి, జి. అప్పన్న, గోవిందరావు, ఎస్ఐలు విభీషణరావు, రమేష్, టీడీపీ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి పాల్గొన్నారు.


శక్తి టీమ్ ద్విచక్రవాహనాలను ప్రారంభిస్తున్న హోంమంత్రి అనిత

బ్రిటీష్ సైనికాధికారుల సమాధులను పరిశీలించిన జడ్జి

నర్సీపట్నం, జూలై 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మెయిన్ రోడ్డుని ఆనుకొని బంకు ఎదురుగా ఉన్న బ్రిటీష్ సైనికాధికారుల సమాధుల స్థలాన్ని గురువారం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి. షియాజ్‌ఖాన్, పురావస్తుశాఖ ఏడీ, మునిసిపల్ కమిషనర్, సర్వే అధికారులతో కలిసి సందర్శించారు. స్థలం పరిరక్షణ, అభివృద్ధి కోసం న్యాయ సేవాధికార సంస్థలకు అల్లూరి స్మారక ప్రాంతాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ పీవీ సత్యనారాయణరావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు నోటీసులు ఇచ్చి సమాచారం తీసుకున్నారు. పురావస్తు శాఖకు నోటీసు జారీ చేయడంతో ఆ శాఖ నుంచి ఏడీ ఫాల్గుణరావు హాజరయ్యారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఆక్రమణ కాకుండా స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ సురేంద్ర తెలిపారు. పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న ఈ స్థలాన్ని నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి చేస్తామని పురావస్తుశాఖ ఏడీ ఫాల్గుణరావు తెలిపారు. సమాధుల స్థలంలో త్వరలో హెచ్చరిక బోర్డు పెడతామన్నారు.


బ్రిటీష్ సైనికాధికారుల సమాధుల స్థలాన్ని సందర్శించిన న్యాయమూర్తి షియాజ్‌ఖాన్, పురావస్తు శాఖ ఏడీ ఫాల్గుణరావు, కమిషనర్ సురేంద్ర

సింహాచలం జనసంద్రం

... 5వ పేజీ తరువాయి

హెచ్‌బీ కాలనీ వైపు వెళ్లకుండా నేరుగా జాతీయ రహదారిపైనే నడక కొనసాగించారు. వారు అలా ఇసుకతోట, మద్దిలపాలెం, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, బిర్లా జంక్షన్, ఎన్ఏడీ మీదుగా గోపాలపట్నం నుంచి పెట్రోల్ బంక్‌కు చేరుకొని శ్రీనివాస నగర్, ప్రహ్లాదపురం మీదుగా సింహాచలం చేరుకున్నారు. ఇటు నుంచి వెళ్లేవారు, అటు నుంచి వచ్చేవారితో గోశాల జంక్షన్ గురువారం ఉదయం కిక్కిరిసిపోయింది.

అధికారులు భక్తుల సంఖ్యకు తగినట్టు వసతి ఏర్పాట్లు అంటే తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి శిబిరాలు ఏర్పాటుచేశారు గానీ వచ్చిన వారిని ఏ మార్గాల ద్వారా బయటకు పంపించాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. భక్తుల నడకకు ఇబ్బంది లేకుండా వాహనాల ట్రాఫిక్‌ను మళ్లించారు గానీ లక్షలాదిగా వచ్చిన భక్తులను ఎటు నుంచి అనుమతించి, ఎటు వైపు పంపాలనే దానిపై యోచన చేయలేదు. భక్తులు గిరి ప్రదక్షిణ చేసిన తరువాత బస్సుల్లో తిరిగి వెళ్లాల్సి ఉంది. గోశాల వద్ద బస్సులను పెట్టారు. అక్కడికి చేరుకోవడానికి వీలు కాలేదు. ట్రాఫిక్ జామ్ అయిపోయింది. బస్సులు కదలలేదు. ఉన్నవి బయటకు వెళ్లలేదు. బయట ఉన్నవి లోపలకు రాలేదు. ఇలా గురువారం ఉదయం కొన్ని గంటలు నడిచింది.

కొందరు గోశాల జంక్షన్ నుంచి వేపగుంట వైపు రావడంతో వేపగుంట మార్గం కూడా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జామ్ అయింది. ఈ రకమైన సమస్యలు వస్తాయని అసలు పోలీసులు ఊహించలేదు. అదేవిధంగా బుధవారం రాత్రి భక్తులు హనుమంతవాక మలుపులో రోడ్డును ఇటు నుంచి అటు దాటడం వల్ల ట్రాఫిక్ మద్దిలపాలెం వరకు నిలిచిపోయింది. పోలీసులు అంతా సింహాచలం వైపే ఉండడంతో ఇక్కడ సమస్యను పరిష్కరించేవారు కరవయ్యారు. కొత్తగా వేపగుంట జంక్షన్, గోశాల, తొలిపావంచాల వద్ద కూడా ట్రాఫిక్ ప్లాన్ చేసుకోవలసి ఉందని అధికారులకు అనుభవంలోకి వచ్చింది.

విద్యుదాఘాతంలో యువకుడి మృతి

మాడుగుల రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డి.గొటివాడ గ్రామానికి చెందిన బొబ్బాది శివాజీ (22) గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఉదయం పామాయిల్ చెట్ల కొమ్మలు నరికివేస్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో పడిపోయాడు. వెంటనే స్థానికులు మాడుగుల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు నిర్ధారించారు. కుమారుడు మృతితో తల్లిదండ్రులు భోరున విలపించారు.


మృతుడు శివాజీ

ఆటో బోల్తా పడి విద్యార్థి మృతి

ఆనందపురం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శొంఠ్యాం సమీపంలోని సర్వీసు రోడ్డులో ఆటో బోల్తా పడడంతో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. సీఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ప్రకారం.. అనకాపల్లి జిల్లా వడ్డాది మాడుగులకు చెందిన నందారపు ఉమా పవన్ (19) తగరపువలసలో ఉన్న అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. శొంఠ్యాం ఎన్ఎస్‌ఆర్ ఐటీ కళాశాలలో చదువుతున్న స్నేహితులు హరి, ప్రవీణ్, సింహాద్రి సందీప్‌తో కలిసి బుధవారం సింహగిరి ప్రదక్షిణకు వెళ్లాడు. గురువారం ఉదయం వారంతా సత్రం జంక్షన్‌కు వచ్చి నీళ్లకుండీలో ఉన్న స్నేహితుల రూమ్‌కు వెళ్లడానికి ఆటో ఎక్కారు. ఆటో శొంఠ్యాం వద్దకు వచ్చేసరికి డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బోల్తా పడింది. ఉమా పవన్ ఎడమ వైపు కూర్చోవడంతో రోడ్డుపై పడిన వెంటనే తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు తండ్రి రాము ఫిర్యాదు మేరకు పోలీసులు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ఆసుపత్రికి తరలించారు.


ఆటో పక్కన విద్యార్థి మృతదేహం

యువకుడి ఆత్మహత్యాయత్నం

కొయ్యూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): భార్యతో నెలకొన్న స్వల్ప మనస్పర్థలతో కొయ్యూరుకు చెందిన కాటం బాలరాజు గురువారం చీమల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి రాజేంద్రపాలెం పీహెచ్‌సీకు తరలించారు. అనంతరంమెరుగైన చికిత్సకు నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

అన్న మందలించాడని మరొకరు..

చింతలపూడి పంచాయతీ గింజర్తికి చెందిన పి. ప్రసాద్ (25) అన్న మందలించాడనే కోపంతో బుధవారం రాత్రి గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రస్తుతం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కోలుకున్నట్టుగా కుటుంబీకులు తెలిపారు.

చెట్టు పైనుంచి పడి గిరిజనుడికి గాయాలు

కొయ్యూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదరాళ్ల పంచాయతీ జువ్విరేవుల గ్రామానికి చెందిన పాంగి రాజారావు చెట్టుపైనుంచి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఉదయం గ్రామానికి సమీప అటవీ ప్రాంతంలో తేనె సేకరణకు వెళ్లిన రాజారావును ఒక్కసారిగా తేనె టీగలు దాడి చేయడంతో అతను చెట్టుపైనుంచి పట్టు తప్పి పడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంట వెళ్లిన వారు అతనిని రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తరలించి చికిత్సనందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	75.00
లైవ్ ధర	95.00
విత్ స్కిన్	160.00
స్కిన్ లెస్	170.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544